వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శనివారం, జనవరి 24, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## రష్యా, ఉక్రెయిన్, అమెరికా చర్చలు ప్రారంభం

అబుదాబి : రష్యా, ఉక్రెయిన్, అమెరికా తొలి త్రైపాక్షిక చర్చలు శుక్రవారం అబుదాబిలో ప్రారంభమయ్యాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలనే లక్ష్యంతో ఈ చర్చలు జరుగుతున్నాయి. రెండు రోజుల పాటు ఇవి కొనసాగనున్నాయి. యుద్ధం సమయంలో తాను ఆక్రమించుకున్న ఈస్టర్న్ డాన్‌బాస్‌ను ఖాళీ చేసేది లేదని రష్యా స్పష్టం చేసింది.





## మధురాంతకంలో మోదీ భారీ సభ

- తమిళనాడు ఎన్డీయేతోనే : ప్రధాని
- ఎన్డీయే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం
- డీఎంకే ప్రభుత్వానికి వీడ్కోలు పిలుపు
- ఎన్డీయేలో ఐక్యత ప్రదర్శన
- రాష్ట్రవ్యాప్తంగా శ్రేణుల్లో ఉత్సాహం
- ఎన్డీయేపై ప్రజల విశ్వాసం

2లో

## ట్రంప్ అబద్ధాల్ని ఎండగట్టిన ఇరాన్

- 800 ఉరిశిక్షల వాదనకు తీవ్ర ఖండించిన ఇరాన్
- మరణశిక్షల నిర్ణయమే లేదని ప్రకటన
- అరెస్టుల సంఖ్యపై స్పష్టత
- తప్పుదారి పట్టించే ప్రచారం వద్దు
- రాజకీయ లాభాల కోసమే వ్యాఖ్యలు



# డ్వాక్రా సంఘాల ఖాతాలపై చార్జీలు తగ్గించండి





- మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి: సీఎం చంద్రబాబు
- దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం
- టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్

అమరావతి, డ్వాక్రా సంఘాల తరహాలోనే రైతులకు ప్రోత్సాహం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లను కోరారు. డ్వాక్రా సంఘాల మాదిరిగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలన్నారు. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్లు ప్రోత్సాహం అందించాలన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం సీఎం అధ్యక్షతన జరిగింది. దావోస్ పర్యటన ముగించుకుని ఉదయాన్నే రాష్ట్రానికి విచ్చేసిన చంద్రబాబు నేరుగా బ్యాంకర్లతో భేటీ అయ్యారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్షించారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.2.96 లక్షల కోట్ల మేర రుణాలు ఇచ్చినట్లు ఈ సందర్భంగా బ్యాంకర్లు వెల్లడించారు. కౌలు రైతులకు రూ.1,490 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు(ఎంఎస్ఎంఈ) రూ.95,714

- మిగతా 2వ పేజీలో



## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి:

- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

2లో



## ప్రపంచంలో రెండో అత్యంత రద్దీ నగరంగా బెంగళూరు

- టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2025 వెల్లడి
- 10 కిలోమీటర్లకు 36 నిమిషాలు
- ఏటా 168 గంటలు ట్రాఫిక్‌లోనే
- సగటు వాహన వేగం 13.9 కి.మీ మాత్రమే
- భారత్ నుంచి ఇతర నగరాల ర్యాంకులు



## సోలార్' స్కామ్ రూ.500 కోట్లు

- సీఎం బావమరిదికి సిరులగనిగా సింగరేణి
- జిలెటిన్ స్టిక్స్ కొనుగోలు, ఓబీ టెండర్లలోనూ అవకతవకలు
- సింగరేణి కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి హరీశ్ లేఖ

2లో

# దర్యాప్తు పేరుతో దుష్ప్రచారం



2లో

- సిట్ వైఖరిని ఎండగట్టిన కేటీఆర్
- హీరోయిన్ల పేర్లతో క్యారెక్టర్ అసాసినేషన్
- ప్రశ్నిస్తే సమాధానం లేదు
- దొంగలకు రక్షణ-ప్రతిపక్షానికి సిట్‌లు

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపాయి. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, తాను అడిగిన సూటి ప్రశ్నలకు సిట్ అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేదని, "నీళ్లు నమిలారు" అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండేళ్లుగా సాగుతున్న దర్యాప్తు పేరు మీద ప్రభుత్వం కాలక్షేప రాజకీయాలు చేస్తోందని, తమ పార్టీ నేతల వ్యక్తిత్వ హననం చేయడమే లక్ష్యంగా లీకుల మీద లీకులు

- మిగతా 2వ పేజీలో



## ముగిసిన మిథున్ రెడ్డి ఈడీ విచారణ...

- ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి విచారణ
- హైదరాబాద్‌లో 7 గంటల పాటు ప్రశ్నించిన ఈడీ అధికారులు
- విజయసాయి రెడ్డి విచారణ జరిగిన మరుసటి రోజే హాజరైన మిథున్ రెడ్డి
- మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసిన దర్యాప్తు సంస్థ
- కోర్టు ఆదేశాల వల్ల వివరాలు వెల్లడించలేనని స్పష్టం

ఏపీ మద్యం కుంభకోణం (ఏపీ లిక్కర్ స్కామ్) కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులో భాగంగా వైసీపీ రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో చోటుచేసుకున్న అక్రమాలు, నిధుల మళ్లింపు ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే.

వాయిస్ టుడే
శనివారం, జనవరి 24 , 2026

# దర్యాప్తు పేరుతో దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. సిట్ విచారణలో తాను పూర్తి సహకారం అందించానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఒక బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా చట్టానికి లోబడి వ్యవహరిస్తామని, ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని అన్నారు. అయితే విచారణ పేరిట జరుగుతున్న దుష్ప్రచారం, అసత్య వార్తలపై తాము మౌనంగా ఉండబోమని హెచ్చరించారు. ముఖ్యంగా హీరోయిన్ల పేర్లతో తమపై దుష్ప్రచారం జరిగిన విషయాన్ని సూటిగా సిట్ అధికారులను ప్రశ్నించానని చెప్పారు. "హీరోయిన్ల పేర్లతో మీడియాకు లీకులు ఇచ్చింది మీరేనా? అవి నిజమా కాదా?" అని అడిగితే, అలాంటి వార్తలు తాము మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారని వివరించారు. మీడియాకు కూడా తప్పుడు వార్తలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని కేటీఆర్ అన్నారు. తమకు కూడా కుటుంబాలు ఉన్నాయని, ఇలాంటి దుష్ప్రచారంతో వ్యక్తిగత జీవితాలను దెబ్బతీయొద్దని కోరారు. ప్రభుత్వం తన రెండేళ్ల అసమర్థ పాలన, వైఫల్యాలు, అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి "కథాచిత్రాలు" నడుపుతోందని ఎద్దేవా చేశారు. అసలు ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా చేయడమే ఈ లీకుల రాజకీయాల వెనుక ఉద్దేశమని ఆయన విమర్శించారు.

విచారణ సందర్భంగా "ఇప్పుడు కూడా మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయా?" అని సిట్‌ను ప్రశ్నించానని కేటీఆర్ వెల్లడించారు. ఆ ప్రశ్నకు కూడా స్పష్టమైన సమాధానం రాలేదని, అధికారులు మాట దాటవేసే ప్రయత్నం చేశారని చెప్పారు. కొన్ని పేర్లు చెప్పి "వాళ్లు తెలుసా?" అని అడిగిందే అడిగి, తిప్పితిప్పి ప్రశ్నలు వేసి చిరాకు పెట్టారని ఆరోపించారు. అసలు కేసు సారాంశంపై కాకుండా, అనవసర ప్రశ్నలతో విచారణను సాగించడం వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# సోలార్' స్కామ్ రూ.500 కోట్లు

హైదరాబాద్ : 'సింగరేణి సంస్థ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న మూడు సోలార్ పవర్ ప్లాంట్లలో దాదాపు రూ.500 కోట్ల కుంభకోణం జరిగింది. ఈ కాంట్రాక్టులను అస్మదీయులకు కట్టబెడుతున్నారు. ఎంఎస్‌ఎంఈలు పాల్గొనకుండా ఉండేందుకు 107 మెగావాట్లకు సింగిల్ టెండర్ పిలిచారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన అడ్డుపెట్టి రూ.250 కోట్లు అదనంగా చెల్లించేలా తమకు అనుకూలంగా ఉండే గిల్టీ పవర్ లిమిటెడ్ అనే సంస్థకు కట్టబెట్టారు. ఒక్కో మెగావాట్‌కు రూ. 3 కోట్ల నుంచి రూ.3.10 కోట్ల వ్యయం అయ్యే వాటిని మెగావాట్‌కు అదనంగా రెండు కోట్లు చెల్లిస్తున్నారు'అని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. 'సింగరేణి భూముల్లో ఏర్పాటయ్యే ఈ సోలార్ పవర్ ప్లాంట్లకు ఒక్కో మెగావాట్‌కు రూ.5.4 కోట్లు సింగరేణి సంస్థ.. సదరు కాంట్రాక్టర్‌కు చెల్లిస్తుంది. రామగుండం కేంద్రంగా కుంభకోణం జరిగింది. 67 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటుకు సంబంధించిన మరో కుంభకోణంలో రూ.480 కోట్లకు అనుకూలమైన వారికి టెండరు కట్టబెట్టారు. రెండు కుంభకోణాల్లోనూ రూ.250 కోట్ల చొప్పున మొత్తం రూ.500 కోట్లు చేతులు మారాయి. శనివారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగే సమీక్ష సమావేశంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఈ టెండర్ల బాగోతంపై విచారణ జరపాలి'అని శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు కోరారు.

# కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి:

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడమే బెటర్ అని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

# ప్రపంచంలో రెండో అత్యంత రద్దీ నగరంగా బెంగళూరు

ట్రాఫిక్ రద్దీ విషయంలో బెంగళూరు మరోసారి ప్రతికూల రికార్డు సృష్టించింది. ప్రపంచంలోనే రెండో అత్యంత రద్దీ నగరంగా బెంగళూరు నిలిచిందని నెదర్లాండ్స్‌కు చెందిన ప్రముఖ లొకేషన్ టెక్నాలజీ సంస్థ టామ్‌టామ్ (ఃశీమశీఎ) విడుదల చేసిన ట్రాఫిక్ ఇండెక్స్ 2025 నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో మెక్సికో సిటీ తొలి స్థానంలో నిలవగా, ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఐటీ హబ్‌గా, వేగంగా విస్తరిస్తున్న మెట్రో నగరంగా పేరుగాంచిన బెంగళూరు, ట్రాఫిక్ సమస్యలతో మాత్రం దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా తీవ్ర విమర్శలకు గురవుతోంది. నివేదిక ప్రకారం, 2025లో బెంగళూరు నగరంలో 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి సగటున 36 నిమిషాల 9 సెకన్ల సమయం పట్టింది. ఇది 2024తో పోలిస్తే 2 నిమిషాల 4 సెకన్లు ఎక్కువ కావడం గమనార్హం. అంటే నగరంలో వాహనాల సంఖ్య పెరుగుతుండటంతో పాటు, రోడ్డు మౌలిక వసతులు, ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థలు ఆ వేగానికి అనుగుణంగా అభివృద్ధి చెందలేకపోతున్నాయన్నది స్పష్టంగా కనిపిస్తోంది. రోజు రోజుకు పెరుగుతున్న ఐటీ ఉద్యోగులు, ప్రైవేట్ వాహనాలు, నిర్మాణ పనులు ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. రద్దీ సమయాల్లో బెంగళూరు వాహనదారులు ఏటా సగటున 168 గంటలు ట్రాఫిక్‌లోనే గడుపుతున్నారని టామ్‌టామ్ నివేదిక పేర్కొంది. ఇది దాదాపు 7 రోజులకు సమానం. 2024తో పోలిస్తే ఇది సుమారు 13 గంటలు ఎక్కువ కావడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఉద్యోగానికి వెళ్లే వారు, విద్యార్థులు, వ్యాపారులు రోజూ గంటల కొద్దీ ట్రాఫిక్‌లో చిక్కుకుని సమయంతో పాటు శారీరక, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. దీనివల్ల ఉత్పాదకత తగ్గడమే కాకుండా, ఇంధన వ్యయం, కాలుష్యం కూడా పెరుగుతున్నాయి. ఖగత కొన్ని సంవత్సరాలుగా బెంగళూరు ట్రాఫిక్ పరిస్థితి క్రమంగా దిగజారుతోంది. 2023లో ప్రపంచ రద్దీ నగరాల జాబితాలో ఆరో స్థానంలో ఉన్న బెంగళూరు, 2024లో మూడో స్థానానికి చేరింది. 2025 నాటికి రెండో స్థానానికి ఎగబాకడం (లేదా దిగజారడం) నగరంలో పరిస్థితి మరింత చేదుగా మారుతున్నదని సూచిస్తోంది. రద్దీ వేళల్లో బెంగళూరు నగరంలో సగటు వాహన వేగం గంటకు కేవలం 13.9 కిలోమీటర్లకు పడిపోయిందని నివేదిక తెలిపింది.

# మధురాంతకంలో మోదీ భారీ సభ

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయే కూటమి ఎన్నికల ప్రచారానికి మధురాంతకం వేదికగా అధికారికంగా శ్రీకారం చుట్టారు. చెన్నైతిండివనం జాతీయ రహదారిపై ఉన్న మధురాంతకంలో ఈరోజు మధ్యాహ్నం జరగనున్న భారీ బహిరంగ సభతో ఎన్డీయే ఎన్నికల సమరభేరీ మోగించనుంది. ఈ సభకు ముందు ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక ఎక్స్ (ట్విట్టర్) ద్వారా కీలక సందేశం ఇచ్చారు. అవినీతి డీఎంకే ప్రభుత్వానికి వీడ్కోలు పలికే సమయం ఆసన్నమైందని, తమిళనాడు ప్రజలు ఎన్డీయేతోనే ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా చర్చకు దారితీశాయి. మధురాంతకంలో జరగనున్న ఈ బహిరంగ సభను ఎన్డీయే కూటమి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ సభతోనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కూటమి భావిస్తోంది. అన్నాడీఎంకే, బీజేపీ, పీఎంకే, టీఎంసీ, ఏఎంఎంకే వంటి కీలక మిత్రపక్షాల నేతలు ఈ సభకు హాజరుకానున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచీ వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు, సాధారణ ప్రజలు తరలివస్తారని ఎన్డీయే వర్గాలు అంచనా వేస్తున్నాయి.



ఇప్పటికే సభా ప్రాంగణం పరిసరాల్లో భారీ ఏర్పాట్లు పూర్తయ్యాయి.ప్రధాని మోదీ ఈ సభలో డీఎంకే ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి ఆరోపణలను ప్రధానంగా ప్రస్తావించనున్నారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాలను డీఎంకే ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని, అభివృద్ధిని అడ్డుకుంటోందని మోదీ గతంలోనే పలుమార్లు విమర్శించారు. అదే అంశాన్ని మరింత ఘాటుగా ప్రజల ముందుంచుతూ, రాష్ట్రంలో మార్పు అవసరమని ఆయన పిలుపునిచ్చే అవకాశం ఉంది. "అవినీతి, కుటుంబ రాజకీయాలకు తావులేని పాలన కావాలంటే ఎన్డీయేకు మద్దతివ్వాలి" అన్న సందేశాన్ని ఈ సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ వ్యూహకర్తలు భావిస్తున్నారు.

ఈ సభకు ఎన్డీయే కూటమిలోని భాగస్వామ్య పక్షాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరవడం రాజకీయంగా కీలకంగా మారింది. ముఖ్యంగా అన్నాడీఎంకే, పీఎంకే నేతల ఉనికి ద్వారా కూటమిలో ఐక్యతను బలంగా ప్రదర్శించాలన్నది ఎన్డీయే లక్ష్యం. గత కొంతకాలంగా కూటమి సమీకరణలపై సాగుతున్న ఊహాగానాలకు ఈ సభతో తెరపడుతుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. ఎన్డీయేలో ఎలాంటి విభేదాలు లేవని, డీఎంకేకు గట్టి ప్రత్యామ్నాయంగా కూటమి సిద్ధంగా ఉందన్న సందేశాన్ని ప్రజల్లోకి పంపాలని కూటమి ప్రయత్నిస్తోందిబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ ఇప్పటికే ఈ సభ ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రజావ్యతిరేక డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించడమే ఎన్డీయే లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరిగిన అవినీతి, చట్టసువ్యవస్థ సమస్యలు, యువతకు ఉద్యోగావకాశాల కొరత వంటి అంశాలను ప్రజల ముందుంచి డీఎంకేపై రాజకీయ దాడి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# డ్వాక్రా సంఘాల ఖాతాలపై చార్జీలు తగ్గించండి

కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన ఉండాలి. గత పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి. ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారు. క్రెడిబిలిటీ ఉంటే తక్కువ వడ్డీకే రుణాలు తెచ్చుకోవచ్చు. అందుకే క్రెడిబిలిటీకి, బ్రాండింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. ఏపీలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ–షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటికే రూ.49 వేల కోట్ల రుణాలు రీ–షెడ్యూల్ చేశాం. రుణాల రీ–షెడ్యూల్ వల్ల రూ.1,108 కోట్ల మేర ఆదా చేసుకోగలుగుతున్నాం' అని అన్నారు. 'ఎంఎసఎంఈలు, ఇతర కీలక రంగాలకు బ్యాంకర్ల సహకారం కావాలి. వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎసఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వంతో పాటు బ్యాంకులు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. దీనివల్ల ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవారంగాలు కూడా అభివృద్ధి చెంది రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంఎసఎంఈలు ఆర్థికంగా ఎదిగేలా, మరింత ప్రోత్సాహం ఇవ్వాలి. అప్పుడే అన్ని రంగాల్లో బడుగులూ ఎదుగుతారు. వారికి ప్రభుత్వం నుంచి చేయాల్సింది చేస్తున్నా. బ్యాంకర్ల నుంచీ సహకారం ఉండాల్సిందే. దీనివల్ల పేద–ధనికుల మధ్య తారతమ్యాలు పోతాయి. పీపీపీ ప్రాజెక్టులకు వీజీఎఫ్ ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానంతో ముందుకెళ్తున్నాం. సేవారంగం పుంజుకునేందుకు ప్రణాళికలు వేస్తున్నాం. పునరుత్పాదక ఇంధన రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలివ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారెంటీ ఇస్తున్న విషయాన్ని బ్యాంకర్లు గుర్తించాలి. టిడ్కో ఇళ్లపై గత ప్రభుత్వ హామీ అమలు కాక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లకున్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నాం.



బ్యాంకర్లు కూడా సహకరించాలి. డ్వాక్రా సంఘాల బ్యాంక్ ఖాతాలపై 15 రకాల చార్జీలు వేస్తున్నారు. వీటిని తగ్గించాలి. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. గత ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించింది. ఇప్పుడు భూ రికార్డులకు పూర్తి భద్రత కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నాం. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాలకు క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టే అంశంపై ఆలోచన చేయాలి. ఇకపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశాలకు జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించండి' అని సీఎం సూచించారు. 'రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. బ్యాంకులు సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు ఇటీవలే శంకుస్థాపన చేశాం. నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలి' అని చంద్రబాబు అన్నారు. స్టార్టప్ కంపెనీలకు చేయూతనిచ్చే అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పరిశ్రమలు ప్రారంభించే వారికి వివిధ బ్యాంకులు మద్దతు ఇస్తున్నట్లు బ్యాంకర్లు సీఎం దృష్టికితెచ్చారు.

# ముగిసిన మిథున్ రెడ్డి ఈడీ విచారణ...

ఇందులో భాగంగా గతంలోనే మిథున్ రెడ్డికి సమన్లు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో శు క్రవారం ఉదయం ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మద్యం విధాన రూపకల్పన, డిస్టిలరీలతో సంబంధాలు, నిధుల లావాదేవీల వంటి పలు కీలక అంశాలపై అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన అనంతరం బయటకు వచ్చిన మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలు ఉన్నందున తాను ఎలాంటి వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసి, అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి వెళ్లిపోయారు. గతంలో ఏపీ పోలీస్ సిట్ (రా×ు) ఇదే కేసులో మిథున్ రెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చి అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిని గురువారం దాదాపు ఏడు గంటల పాటు విచారించిన మరుసటి రోజే మిథున్ రెడ్డిని విచారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఆధారంగా లభించిన సమాచారంతోనే ఈడీ దర్యాప్తును ముందుకు తీసుకెళుతున్నట్లు తెలుస్తోంది. ఈ వరుస విచారణలతో కేసులో మరిన్ని కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, మరికొందరు ప్రముఖులకు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

# ట్రంప్ అబద్ధాల్ని ఎండగట్టిన ఇరాన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. తన జోక్యం వల్లే ఇరాన్‌లో 800 మందికిపైగా నిరసనకారులకు విధించబోయే ఉరిశిక్షలు ఆగిపోయాయంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలకు దూరమైనవని ఇరాన్ న్యాయవ్యవస్థ స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన అగ్ర ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది, ట్రంప్ ఆరోపణలు పూర్తిగా అబద్ధాలని తేల్చి చెప్పారు. రాజకీయ లాభాల కోసమే ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, అంతర్జాతీయంగా ఇరాన్ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రకటనలు చేశారని ఆయన ఆరోపించారు. నిరసనకారులకు సామూహికంగా మరణ శిక్షలు విధించాలన్న నిర్ణయాన్ని ఇరాన్ ప్రభుత్వం ఎప్పుడూ తీసుకోలేదని మొవాహెది స్పష్టం చేశారు. "ఉరిశిక్షలు నిలిపివేశామన్న మాటే తప్పు. అసలు అలాంటి నిర్ణయమే లేదు. ఎవరికీ సామూహికంగా మరణ శిక్షలు విధించలేదు" అని ఆయన తేల్చి చెప్పారు. ట్రంప్ పేర్కొన్నట్లు 800 మందికి పైగా అరెస్టులు కూడా జరగలేదని, అరెస్టయిన వారి సంఖ్యను కావాలని అతిశయోక్తిగా చూపిస్తున్నారని విమర్శించారు. ఈ విధంగా నిర్ధారణ లేని వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయ సంబంధాలను మరింత ఉద్రిక్తం చేస్తుందని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేయొద్దని అంతర్జాతీయ మీడియాకు మొవాహెది విజ్ఞప్తి చేశారు. ఒక దేశాధినేత వ్యాఖ్యలను యథాతథంగా ప్రచురించే ముందు వాస్తవాలను నిర్ధారించుకోవాల్సిన బాధ్యత మీడియాపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయ ప్రకటనలను వార్తలుగా మలచడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో అపోహలు పెరుగుతాయని, ఇది మీడియా విశ్వసనీయతకే ముప్పుగా మారుతుందని అన్నారు. ఇరాన్‌కు సంబంధించి వాస్తవాలు తెలుసుకోకుండా పాశ్చాత్య మీడియా తరచూ తప్పుడు కథనాలు ప్రచారం చేస్తోందని కూడా ఆయన ఆక్షేపించారు. ఇదే అంశంపై ట్రంప్ గురువారం మీడియాతో మాట్లాడుతూ, ఇరాన్‌లో జరిగిన నిరసనల నేపథ్యంలో వందలాది మందికి ఉరిశిక్షలు విధించేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైందని వ్యాఖ్యానించారు. అయితే అమెరికా తీవ్రంగా హెచ్చరించడంతో ఆ నిర్ణయాన్ని ఇరాన్ వెనక్కి తీసుకుందని ట్రంప్ తెలిపారు. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే 800 మందికి పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయేవారని, అమెరికా నుంచి తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించడంతోనే ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలను ట్రంప్ తన విదేశాంగ విజయంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

అయితే ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా వాస్తవాలకు దూరమని ఇరాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా ఒత్తిడికి తాము ఎప్పుడూ తలొగ్గలేదని, దేశీయ న్యాయ ప్రక్రియలు పూర్తిగా ఇరాన్ చట్టాల ప్రకారమే సాగుతాయని అధికారులు తెలిపారు. విదేశీ నాయకుల హెచ్చరికల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి



తమ దేశంలో లేదని, ట్రంప్ వ్యాఖ్యలు కేవలం రాజకీయ ప్రచారంలో భాగమేనని ఇరాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా అమెరికాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్న వేళ, ట్రంప్ తన అనుచరులను ఆకర్షించేందుకు ఇలాంటి సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారని ఇరాన్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

అమెరికాఇరాన్ మధ్య సంబంధాలు ఇప్పటికే తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతున్నాయి. అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలగిన తర్వాత ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ తరచూ ఇరాన్‌పై ఘాటు వ్యాఖ్యలు చేయడం, ఆంక్షలు విధించడం తెలిసిందే. తాజా వ్యాఖ్యలు కూడా అదే శ్రేణిలో భాగమని అంతర్జాతీయ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇరాన్‌ను మానవ హక్కుల ఉల్లంఘనల దేశంగా ప్రపంచానికి చూపించడమే ట్రంప్ వ్యాఖ్యల వెనుక అసలు ఉద్దేశమని ఇరాన్ ఆరోపిస్తోంది.

# మరణించిన తేదీ అంటూ లేని మహానుభావుడు సుభాష్ చంద్రబోస్

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ జనవరి 23( వాయిస్ టుడే): భారతదేశ స్వతంత్ర పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని కార్యాలయం ఎదురుగా నేడు వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశము నుండి బ్రిటిషర్లను పారద్రోలలంటే ప్రజలకు సైనిక శిక్షణ అవసరమని వారికోసం ఆజాద్ హింద్ ఫౌండేషన్ ని స్థాపించి వేలాది మందికి శిక్షణ నిచ్చి ప్రజలను చైతన్యపరిచిన మొట్టమొదటి నాయకుడు సుభాష్ చంద్రబోస్ గారని, జాతీయ కాంగ్రెస్ కి అధ్యక్షుడైనప్పటికీ గాంధీజీ విధానాలతో వ్యతిరేకిస్తూ, ఈ దేశంలో సోషలిస్టు వ్యవస్థను ఏర్పరచాలని దానికి ఇతర దేశాల మద్దతు కూడా తీసుకోవాలని చెప్పి దేశ స్వాతంత్ర్యోద్యమంలో వివిధ దేశాల



నుండి మద్దతు సంపాదించారని అన్నారు. ముఖ్యంగా యువకులు కేవలం చదువుకోవడమే కాకుండా దాన్ని సమాజానికి ఉపయోగించాలని తద్వారా సమాజంలో శాంతి నెల కోల్పోవచ్చని ఆనాడే యువకులకు దిశా నిర్దేశం చేశారని, మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని తెచ్చి పెడతా అని నినాదం ఇచ్చి ప్రజలను చైతన్యపరిచినటువంటి గొప్ప వ్యక్తి అందరితో నేతాజీగా పిలవబడిన మహానాయకుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. వారి స్ఫూర్తితో తర్వాతి తరాలు తమ వారసులకు సుభాష్ చంద్రబోస్ అని పేరు పెట్టడం ఒక సుభాష్ చంద్రబోస్ దక్కుతుందని, నేడు అదే స్ఫూర్తితో యువకులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శిలు రాములు , హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ సిపిఐ నాయకులు దుర్గయ్య, కె వెంకటేష్, రవి, సామెల్, యాదగిరి, శ్రీనివాస్ చారి,నారాయణ మేస్త్రి, యువజన నాయకులు కీర్తి, వంశీ,సుంకిరెడ్డి, నరేంద్ర చారి పాల్గొన్నారు.



## ప్రజల అభీష్టమేరకు కంటోన్మెంటును జిహెచ్ఎంసిలో విలీనం చేయాల్సిందే మధుయాష్కి గౌడ్

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపడుతున్న దీక్షకు సంఘీభావం తెలిపిన మధుయాష్కి

ఎల్ బి నగర్ జనవరి 23(వాయిస్ టుడే): కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయాలన్న డిమాండ్ తో నాలుగు రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ శుక్రవారం మద్దతు తెలిపారు. శ్రీగణేష్ చేపడుతున్న దీక్షా శిబిరం వద్దకు వెళ్లిన మధుయాష్కీ తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్న డిమాండ్ న్యాయ సమ్మతమైనదన్నారు. కంటోన్మెంట్లో నివసిస్తున్న ప్రజలకు సకాలంలో ఇంటి అనుమతులు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర కనీస మౌలిక వసతులకు పొందాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎంపీ అయిన ఈటల రాజేందర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒకప్పుడు నగరానికి శివారులో కంటోన్మెంటు ఉండేదని, ఇప్పుడు నగర విస్తరణతో జిహెచ్ఎంసిలో భాగమైందన్నారు. లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తో పాటు పలు రాష్ట్రాలలోని కంటోన్మెంట్ ప్రాంత ఎంపీలతోనూ మాట్లాడి కంటోన్మెంట్ ల విలీనంపై చర్చించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వాలు పనిచేయాల్సిందేనని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేసే వరకు జరిగే పోరాటంలో, నా సంపూర్ణ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు.



## విద్యార్థులకు ఉపయోగకరం పేపర్ పఠనం

### దొంతిరి హరిశంకర్ రెడ్డి మాజీ కార్పొరేటర్

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 23 : జిహెచ్ఎంసి పరిధిలో మేడిపల్లి డివిజన్ జెడ్పిహెచ్ఎస్ మెడిపల్లి పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధి మరియు పఠన అలవాట్లను పెంపొందించాలనే ఉద్దేశంతో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, సంవత్సరం పొడవునా సాక్షి దినపత్రికను స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ పత్రికలో అందుబాటులో ఉన్న ఎస్సెస్సీ రాజ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంత ఉపయోగకరంగా ఉండి వారి పరీక్షా సిద్ధతకు దోహదపడనుంది,అని ప్రతిరోజూ పత్రిక చదివే అలవాటు ద్వారా విద్యార్థుల భాషా నైపుణ్యం, సాధారణ జ్ఞానం, విశ్లేషణాత్మక ఆలోచన శక్తి మరింత మెరుగుపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి సహకారం ఎంతో ప్రోత్సాహకరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సేవాభావ కార్యక్రమానికి జెడ్పిహెచ్ఎస్ మెడిపల్లి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, దొంతిరి హరిశంకర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, రవీందర్ చారి,శివరాజ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మైసమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలిన

### మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్.

### ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేసిన జిల్లా అధ్యక్షులు.



ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 23 : ఘట్ కేసర్ సర్కిల్ పరిధిలో నిర్వహించనున్న గట్టు మైసమ్మ మహా జాతర ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు,అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల శుభ్రత, భక్తులకు మౌలిక సదుపాయాలు, త్రాగునీరు, విద్యుత్, భద్రత వంటి అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రజల విశ్వాసాలతో ముడిపడి ఉన్న జాతరను విజయవంతంగా నిర్వహించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక ప్రధాన కరదర్శి వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మచందర్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నేతాజీ సుభాస్ చంద్రబోస్ జన్మ దిన సందర్భంగా ఇంగ్లీస్ యునియన్ హైస్కూల్

కవాడిగూడ లో కార్యక్రమ్ నిర్వహించారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి భారత స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన మొదటి వ్యక్తి మన నేతాజి. రిస్క్ తీసుకోవాల్సిన అవసరం రాకపోతే, ఎలాంటి పోరాటమూ లేకపోతే.జీవితం మీద ఆసక్తి సగం చచ్చిపోతుంది. యువత కేవలం చదువుకుంటే సరిపోదు. ఆ చదువును సమాజం కోసం వినియోగించాలి. అన్యాయాలూ అక్రమాలతో రాజీపడటానికి మించిన నేరం లేదన్నారు.పులిగారి గోవర్ధన్? రెడ్డి,



## నర్సారెడ్డి భూపతి రెడ్డి వివిధ దేవస్థానాలలో జరిపే ప్రత్యేక పూజల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ జనవరి 23( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గణేష్ నగర్ అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బౌరంపేట్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణ మహోత్సవం ప్రత్యేక పూజల్లో పాల్గొనాల్సిందిగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వర్లు పద్మా రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించిన లిటిల్ లిల్లీ స్కూల్

కుత్బుల్లాపూర్ జనవరి 23( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో లిటిల్ లిల్లీ స్కూల్?లో వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతీ పూజ, సరస్వతి హోమం మరియు అక్షరాభ్యాస కార్యక్రమాలు స్కూల్ చైర్పర్సన్ మంజుల ప్రకాష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో భక్తి గీతాలు, ఆధ్యాత్మిక స్తోత్రాలతో వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చగా, చిన్నారులను అభినందించి ఉపాధ్యాయులతో కలిసి సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు మరియు సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యంగా లిటిల్ లిల్లీ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని తెలియజేసి తదుపరి.. జీడిమెట్ల గ్రామం లో దాత్రిక్ మోడల్ స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సతీష్,సతీష్ చక్రవర్తి, ఎశ్వంత్,పాపయ్య దొర,శ్రవణ్ బోస్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఆయన ధర్మపత్ని

కుత్బుల్లాపూర్ జనవరి 23( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగదిరిగుట్టలోని శ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన 55వ కళ్యాణ మహోత్సవం సందర్భంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఆయన ధర్మపత్ని హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు బుచ్చి రెడ్డి, వేణు గౌడ్, రవీందర్, రాజు, సునీత, శ్రీనివాస్ చారి, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, కృష్ణ గౌడ్, పిల్లి ఆంజనేయులు, మాధవి రెడ్డి, సంజీవ్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, చంద్రకళ, అనిత రెడ్డి, రజిత, గఫ్ఫార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్‌లో సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి

కుత్బుల్లాపూర్ జనవరి 23(వాయిస్ టుడే): ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్వామి సుభాష్ చంద్రబోస్ జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకం అన్నారు... అలాగే వారు స్వాతంత్ర ఉద్యమంలో వారు చేసిన పోరాట పటిమ ఎనలేనిదని చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయేదని పేర్కొన్నారు, నేటి యువతకు సుభాష్ చంద్రబోస్ జీవితం ఒక స్ఫూర్తిదాయకం మరియు ఒకఆదర్శం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోనేటి నాగేశ్వరరావు వీరేశం డివిజన్ జనరల్ సెక్రెటరీ నాగిరెడ్డి డివిజన్ మహిళ అధ్యక్షురాలు తులసి ఆటో యూనియన్ అధ్యక్షుడు విజయ్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు దాత్రిక శ్రీనివాస్, రంగనాథ్, జగదీష్, పరుశరాములు, త్రిమూర్తులు సోలేమన్ తదితరులు పాల్గొన్నారు...

# బీజేపీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై బౌరంపేట్‌లో రైతుల సమావేశం

## కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

కుత్బుల్లాపూర్ జనవరి 23(వాయిస్ టుడే): దుండిగల్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై బౌరంపేట్ లో రైతుల సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హర్యానా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ నుండి జిహెచ్ఎంసిలో విలీనమైన తర్వాత కన్జర్వేషన్ జోన్లు రైతులకు శాపంగా మారిందని మల్టిజోన్ మార్చే వరకు మీ వెంటే నేనుంటా అని భరోసా ఇవ్వడం జరిగింది.సామాన్య సన్న చిన్నకారు రైతులే ఎక్కువగా ఉన్నారు వారికి జరిగే నష్టం అపారమైనది కావున రైతుల నుండి



ముఖ్యమంత్రి కి ఇవ్వడానికి వినతి పత్రాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం తర్వాత త్వరలో ముఖ్యమంత్రిని ఈయొక్క వివిధ సమస్యల పైన కలిసి విన్నవించి కచ్చితమైన పరిష్కారం కోరుతానని వాళ్ళు స్పందించని యెడల 50 వేల మందితో ఉద్యమ రూపంలో కూడా ప్రభుత్వాన్ని మేడలు వంచి సాధించుకుందాం అని రైతులకు సూచించడం జరిగింది 70 ఏండ్ల నుండి వాళ్ళ అదీనంలో ఉన్న లావణ్య పట్టాలు, ఔటర్ రింగ్ రోడ్డు సొంత పొలంలో నుండి వెళ్లినా కానీ వారి పొలంలోకి దారి ఇవ్వకుండా హెచ్ఎండి అధికారుల దారిని తొలగించడంపై స్పందించి వివరించడం జరిగింది ఈ యొక్క సమస్యపై స్పందించి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు సభ ముఖంగా కోరడం జరిగింది.ఇది అందరి సమస్య అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు సాగుదాం అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా ఇంచార్జి అధ్యక్షులు బౌరంపేట్ మాజీ సర్పంచ్ లు డా ఎస్ మల్లారెడ్డి అర్కల వీరేశం గౌడ్ కొమ్ము మంగమ్మ మాజీ ఎంపీటీసీలు ఎస్ జంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి డి విగ్నేశ్వర్ చారీ,సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి,సరిగారీ సత్తిరెడ్డి,ఆకుల సత్యనారాయణ, పి మాధవరెడ్డి,ఆకుల మల్లేష్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు దమ్మగారి సీతారాంరెడ్డి, తురాయి భానుగౌడ్, నాయకులు ఆర్ నర్సింహా చారి,ఆకుల విజయ్,యశ్వంత్, చిన్న,తలారి రాజ్ కుమార్, నామాల శ్రీకాంత్, విష్ణు తదితరులు నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేతాజీ సుభాస్ చంద్రబోస్ జన్మ దిన సందర్భంగా ఇంగ్లీస్ యునియన్ హైస్కూల్

కవాడిగూడలో కార్యక్రమ్ నిర్వహించారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి భారత స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన మొదటి వ్యక్తి మన నేతాజి. రిస్క్ తీసుకోవాల్సిన అవసరం రాకపోతే, ఎలాంటి పోరాటమూ లేకపోతే.జీవితం మీద ఆసక్తి సగం చచ్చిపోతుంది. యువత కేవలం చదువుకుంటే సరిపోదు. ఆ చదువును సమాజం కోసం వినియోగించాలి. అన్యాయాలూ అక్రమాలతో రాజీపడటానికి మించిన నేరం లేదన్నారు.పులిగారి గోవర్ధన్ రెడ్డి,



## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 'ఆరైవ్ ఆలైవ్' అవగాహన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన సైబరాబాద్ పోలీస్ కమిషనర్



కూకట్ పల్లి: జనవరి 23(వాయిస్ టుడే): కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో 'ఆరైవ్ ఆలైవ్' అవగాహన కార్యక్రమం శుక్రవారం కూకట్ పల్లి ఐడీఎల్ / రంగదాముని చెరువు వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జీవన విధానంలో వచ్చిన మార్పులు, సరైన నిద్ర లేకపోవడం, తొందరగా గమ్యస్థానానికి చేరుకోవాలనే ఆలోచనల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మానవ ప్రాణం ఎంతో అమూల్యమైనదని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అలాగే తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు."స్టార్ట్ ఎర్లీ -- గో స్లోలీ -- రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సురక్షితంగా ప్రయాణం సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారికి బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను కమిషనర్ అభినందించారు.

హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనే అపోహతో కొందరు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నారని, అయితే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రాణాలకే తీవ్రమైన ప్రమాదం పొంచి ఉంటుందని కమిషనర్ హెచ్చరించారు. విద్యార్థులు, యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొంటూ, వారిని దృష్టిలో ఉంచుకొని ఈ తరహా అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోన్ డీసీపీ రీతి రాజ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రత్నకుమార్, అదనపు డీసీపీ (ట్రాఫిక్), బాలానగర్ ఏసీపీ, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ (మూసాపేట), మోటార్ వెహికల్ ఇన్?స్పెక్టర్, ఆర్టీసీ డిపో మేనేజర్?తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నల్లపోచమ్మ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు

హైదరాబాద్, జనవరి 23: కోఠి బ్యాంక్ స్ట్రీట్?, రాణి పార్క్ సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ రెండవ వార్షికోత్సవం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక ఉత్సాహంతో చండీ హోమం నిర్వహించారు. హోమం అనంతరం దేవాలయ కమిటీ, బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి, రామేశ్వర్, నరేష్, విజయ్, పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు.

# చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల సాధనకు జాతీయ స్థాయిలో మరో ఉద్యమం

### సామాజిక న్యాయం కోసం బీసీల ఆత్మగౌరవ పోరాటానికి దేశవ్యాప్త పిలుపు

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి



హైదరాబాద్, జనవరి 23: పార్లమెంటులో ఓబీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించుకునే వరకు దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఓబీసీ సెమినార్?ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ అడిషనల్ కలెక్టర్ రాజేశం, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రమాదేవి, తెలంగాణ సీపీఐ అధ్యక్షుడు వెంకటస్వామి, జాతీయ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, వెంకటరమణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ ఉద్యమ నేతలు, మేధావులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక, విద్యా, రాజకీయ అభ్యున్నతి, చట్టసభల్లో రిజర్వేషన్లు, కేంద్ర ప్రభుత్వ వైఖరి వంటి కీలక అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ, కేంద్రంలో వెంటనే ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అది ఓబీసీల న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో బీసీ ఆత్మగౌరవ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా రగిలిస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేలా బీసీలు తమ హక్కులు సాధించుకుంటారని హెచ్చరించారు. బీసీ వర్గాల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యం దేశవ్యాప్తంగా మరో విప్లవానికి నాంది పలుకుతోందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించి, చట్టసభల్లో న్యాయమైన రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టం చేశారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చి షెడ్యూల్--9లో చేర్చకపోతే, అన్ని రాష్ట్రాల్లోని బీసీ మద్దతుదారులను కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దశాబ్దాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురయ్యారని, స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినా దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు ఇప్పటికీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం రాజకీయ కుట్రేనని విమర్శించారు.

బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అనేక పార్టీలు గతంలో చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేస్తూ, ఇప్పటి పాలకులు కూడా ఆ పాఠాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. సామాజిక న్యాయం సాధించే వరకు, చట్టసభల్లో ఓబీసీలకు న్యాయమైన వాటా దక్కే వరకు ఈ పోరాటం ఆగదని, బీసీల ఆత్మగౌరవ ఉద్యమం రానున్న రోజుల్లో దేశ రాజకీయాలను మలుపు తిప్పుతుందని దుంద్ర కుమారస్వామి స్పష్టం చేశారు.




## ప్రజాస్వామ్య పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం: డీన్లు

కూకట్ పల్లి : జనవరి 23(వాయిస్ టుడే): భారతదేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో యూనివర్సిటీ విద్యార్థులు కీలక భూమిక పోషించాలని సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ వివిధ విభాగాల డీన్లు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాచుపల్లి సాయినగర్?లోని సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీలో శుక్రవారం విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య డాక్టర్ వెల్దండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ కోట్ల హనుమంతరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్లు మాట్లాడుతూ, ఓటు హక్కు ఎంతో అమూల్యమైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకొని ప్రతి ఎన్నికలో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడం, ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతమైన, నైతిక భాగస్వామ్యాన్ని పెంపొందించడమే జాతీయ ఓటర్ దినోత్సవ లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లలిత కళా పీఠం డీన్ డా.రాధా సారంగపాణి, అకడమిక్ డీన్ డా.వనజ ఉదయ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆది లక్ష్మి, ఫోక్ ఆర్ట్స్ విభాగాధిపతి డా.విజయ పాల్ పాతలిత్, డాన్స్ విభాగాధిపతి డా.రత్నశ్రీ పాల్గొని విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.

## జీహెచ్ఎంసి ఎన్నికల్లో బర్కత్ పుర డివిజన్ బీజేపీ నుంచి సూర్యప్రకాష్ సింగ్



హైదరాబాద్, జనవరి 23(వాయిస్ టుడే): రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం బర్కత్ పుర డివిజన్ నుంచి బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కోశాధికారి ఎ. సూర్యప్రకాష్ సింగ్ వెల్లడించారు. శుక్రవారం బర్కత్ పుర లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అంబర్ పేట్ నియోజకవర్గ పరిధి లోని బస్తీలు, కాలనీలతో పాటు అనేక ప్రాంతాల్లో బీజేపీని బలపర్చేందుకు గత 15 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించిన బిజెపి అధిష్టానం తనను కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో దింపేందుకు సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలిపారు. బర్కత్ పుర డివిజన్ ప్రజల ఆశీస్సులతో తాను పోటీ చేసి ఘన విజయం సాధిస్తానని ఎ. సూర్యప్రకాష్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

# పెళ్లికి ముందు మానసిక సంసిద్ధత అవసరమా?

## సైకాలజికల్ కౌన్సిలర్ రాధిక సోమ

బోడుప్పల్ (వాయిస్ టుడే న్యూస్ ఎ జనవరి 23) :భారతీయ సమాజంలో వివాహం అనేది వ్యక్తిగత జీవితంలో అత్యంత కీలకమైన మైలురాయిగా భావించబడుతుంది. పెళ్లి అంటే కేవలం ఇద్దరి మధ్య ప్రేమ బంధమే కాదు---రెండు వ్యక్తిత్వాలు, రెండు కుటుంబ నేపథ్యాలు, రెండు ఆలోచనా విధానాల సమ్మేళనం. మారుతున్న జీవనశైలి, ఉద్యోగ ఒత్తిళ్లు, వ్యక్తిగత ఆశలు దాంపత్య జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, పెళ్లికి ముందు మానసికంగా సిద్ధమవ్వాల్సిన అవసరం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో పెళ్లి అయిన కొద్ది సంవత్సరాల్లోనే దాంపత్య అసంతృప్తి, భావోద్వేగ దూరం, విడిపోవడాల సంఖ్య పెరుగుతున్నట్లు అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ ప్రాముఖ్యత వెలుగులోకి వస్తోంది. ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ అంటే ఏమిటి ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ అనేది పెళ్లికి ముందు వ్యక్తులు లేదా జంటలు పొందే ఒక నివారణాత్మక మానసిక అవగాహన ప్రక్రియ. ఇది సమస్యలు వచ్చిన తర్వాత చేసే చికిత్స కాదు. భవిష్యత్తులో ఎదురయ్యే అవకాశమున్న సమస్యలను ముందుగానే గుర్తించి, వాటిని ఆరోగ్యకరంగా ఎదుర్కొనే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం దీని ప్రధాన లక్ష్యం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దాంపత్య జీవితంలో సమస్యలకు ప్రధాన కారణం ప్రేమ లోపం కాకుండా సరైన సంభాషణ లేకపోవడం, భావోద్వేగ నియంత్రణ లోపించడం, అస్పష్టమైన అంచనాలే.

గొడవలు సహజమే పరిష్కారమే ముఖ్యం

ప్రఖ్యాత మానసిక శాస్త్రవేత్త డా. జాన్ గాట్మాన్ చేసిన పరిశోధనలు ఒక విషయం స్పష్టం చేశాయి--- సంతోషకరమైన దాంపత్యం అంటే గొడవలు లేని జీవితం కాదు. గొడవలను ఎలా నిర్వహిస్తామన్నదే సంబంధం నిలబడటానికి కీలకం.



విమర్శ, అవమానం, రక్షణాత్మక ధోరణి, మౌనం---ఈ నాలుగు ప్రతికూల సంభాషణ విధానాలను గాట్మాన్ "నాలుగు అశ్వాలు"గా పేర్కొన్నారు. ఇవి అధికంగా కనిపించే సంబంధాల్లో విడాకుల అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ ద్వారా ఈ అలవాట్లను ముందుగానే గుర్తించి, ఆరోగ్యకరమైన సంభాషణ పద్ధతులను నేర్పిస్తారు.

### గొడవలను ఎదుర్కొనే విధానం ప్రతి ఒక్కరికీ వేరు

థామస్--కిల్మాన్ కాంఫ్లిక్ట్ మోడల్ ప్రకారం వ్యక్తులు గొడవలను ఐదు విధాలుగా ఎదుర్కొంటారు---గెలవాలనే ధోరణి, తప్పించుకోవడం, ఎదుటివారికి వదిలేయడం, సర్దుబాటు, ఇద్దరికీ లాభపడే పరిష్కారం వెతకడం. ఎప్పుడూ గెలవాలని ప్రయత్నించడం లేదా సమస్యలను పూర్తిగా తప్పించుకోవడం సంబంధాల్లో అసంతృప్తిని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. పరస్పర చర్చ ద్వారా పరిష్కారం వెతకగల జంటల్లో దాంపత్య బంధం మరింత బలంగా ఉంటుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

### గణాంకాలు ఏమంటున్నాయి?

అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం, ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ తీసుకున్న జంటల్లో వైవాహిక సంతృప్తి స్థాయి ఎక్కువగా ఉంటుంది. విడాకుల ప్రమాదం కూడా గణనీయంగా తగ్గుతుంది. గాట్మాన్ పరిశోధనల ప్రకారం, ఆరోగ్యకరమైన దాంపత్యంలో ఒక ప్రతికూల పరస్పర చర్యకు కనీసం ఐదు సానుకూల పరస్పర చర్యలు ఉండే 5:1 నిష్పత్తి కనిపిస్తుంది.

### కౌన్సిలింగ్‌లో చర్చించే ముఖ్యాంశాలు

ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్‌లో వ్యక్తిత్వ అవగాహన, భావోద్వేగ నియంత్రణ, సంభాషణ నైపుణ్యాలు, గొడవల నిర్వహణ, కుటుంబ పరిమితులు, ఆర్థిక ఆలోచనలు, సాన్నిహిత్యం, భవిష్యత్తు లక్ష్యాలు వంటి అంశాలు చర్చకు వస్తాయి. ఇవన్నీ దాంపత్య జీవితానికి బలమైన పునాది వేయడంలో దోహదపడతాయి.

### ముగింపు

ప్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ అనేది సమస్య ఉందనే సంకేతం కాదు. అది బాధ్యతాయుతమైన, అవగాహనతో కూడిన దాంపత్య జీవితానికి తీసుకునే ముందస్తు అడుగు. వివాహం అదృష్టంపై మాత్రమే ఆధారపడే బంధం కాదు--- అవగాహన, పరస్పర గౌరవం, భావోద్వేగ నైపుణ్యాలతో నిర్మించాల్సిన జీవిత భాగస్వామ్యమే నిజమైన వివాహం.

# ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు పోటీపడాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి




వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 23 హుస్నాబాద్ ప్రతినిధి సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ప్రభుత్వ బాలుర కళాశాలలో పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ

ప్రైవేటు కళాశాలలకు పోటీగా ప్రభుత్వ కళాశాలలు పోటీ పడడం అభినందనీయమని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. ప్రభుత్వ బాలుర కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ సిహెచ్. గంగాధర్ అధ్యక్షతన మెగా పేరెంటు టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ సదానందం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కే. లింగమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం డిజిటల్ విధానంలో బోధించుటకు ఏర్పాటుచేసిన ఇంటరాక్టివ్ పానెల్ ల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపి సదానందం మాట్లాడుతూ

" కళాశాలలో డిజిటల్ విధానం అందుబాటులోకి రావడమే కాకుండా కళాశాలలో ప్రత్యేక వెబ్సైట్ ద్వారా విద్యార్థుల వ్యక్తిగత మార్కులను చూసుకునేలా వెబ్సైటు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. కళాశాలలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపక బృందానికి మరింత సహకరించినట్లయితే విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలబడతారు అనడంలో ఎలాంటి ఎలాంటి సందేహం లేదన్నారు.

మరో ముఖ్య అతిథి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కే. లింగమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించుటకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కళాశాలకు కావలసిన ఫర్నిచర్ ను ఏర్పాటు చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి మెగా పేరెంట్ టీచర్ సమావేశం ఏర్పాటు చేయడం విద్యార్థుల తల్లిదండ్రులకు మరింత ఉత్సాహాన్ని నింపేలా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించేలా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. గంగాధర్ మాట్లాడుతూ "బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశానుసారం మెగా పేరెంటు టీచర్ మీటింగ్ కు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, విద్యార్థుల ప్రగతి నివేదికను తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఉన్నత స్థానాలను అధిరోహించిన పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులను మరియు ప్రస్తుత కళాశాల టాపర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఎస్.రాజు, ఎస్. సత్యనారాయణ, సిహెచ్. రాజిరెడ్డి, సిహెచ్. విద్యాసాగర్ , టి. రణధీర్ కుమార్, ఎస్. అశోక్, బి.ఎల్లయ్య , వీ.రజిని , ఎస్. వెంకట ముత్యం, వి. సదాశివ్ , పి. చంద్రమోహన్ , బి. ఝశ్రీఝ ఎమ్. వెంకటేష్, ఏ .మమత గ్రంథపాలకులు ఆర్. వాసవి తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కును అందరూ సమర్థవంతంగా వినియోగించుకోవాలి

రాయికల్( వాయిస్ టుడే) : ప్రజలకు ఓటు హక్కు అవగాహన కల్పించేందుకు రాయికల్ పట్టణంలో ని తాహసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు ఇట్టి సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత తెలిపే ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ పౌరులం అయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతమని మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని తాహసిల్దార్ నాగార్జున సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆర్ ఐ లు పద్మయ్య ,దేవదాసు, ఎంపీ ఓ సుష్మ, పీ ఆర్ ఎ ఇ ప్రసాద్ జీపీఓలు అంగన్వాడీ కార్యకర్తలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సద్ది మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎనగందుల రాజు, ప్రధాన కార్యదర్శి శివనీతి అమరేందర్, నాయకులు లక్ష్మీనారాయణ, కిష్టయ్య,రమ,రజిత,శ్రీనివాస్,గంగారెడ్డి, లింగారెడ్డి,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జంతు కనన గణన



రాయికల్,(వాయిస్ టుడే): రాయికల్ అటవీ రేంజ్ పరిధిలో వన్యప్రాణుల గణన ప్రక్రియ కొనసాగుతోంది. మరో మూడు రోజుల పాటు నిరంతరాయంగా సాగనుంది.

రాయికల్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాన్ని వివిధ విభాగాలుగా విభజించి, ప్రతి బీట్ లోనూ అటవీ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన ప్రాంతాల్లో గణన పూర్తి కాగా, మిగిలిన దట్టమైన అటవీ ప్రాంతాల్లో మరో మూడు రోజుల పాటు ఈ లెక్కింపు కొనసాగనుంది.

**ముఖ్యమైన అంశాలు:** **పాదముద్రల సేకరణ:** అడవిలోని వాగులు, వంకలు మరియు నీటి కుంటల సమీపంలో జంతువుల పాదముద్రలను సేకరిస్తున్నారు. **టెక్నాలజీ వినియోగం:** ప్రతి అడుగును మొబైల్ యాప్ ద్వారా రికార్డ్ చేస్తూ, డేటాను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నారు.

**వన్యప్రాణుల రక్షణ:** జంతువుల సంతతి ఎంతవరకు పెరిగింది? వాటి ఆవాసలకు ఏవైనా ఆటంకాలు ఉన్నాయా? అనే కోణంలో కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. రాయికల్ అటవీ అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ గణనను పర్యవేక్షిస్తున్నారు. మరో మూడు రోజుల్లో గణన మొత్తం పూర్తవుతుందని, అన్నారు ఈ కార్యాలయం లో అధికారులు, సెక్షన్ ఆఫీసర్ నరేష్, విజయ్ కుమార్, బీట్ ఆఫీసర్, రత్నాకర్, ఎండి షేక్ పాషా, సంధ్యారాణి, బేస్ క్యాంప్, సుంగు, భూక్య తిరుపతి, మోతిలాల్పాల్గొన్నారు.

## ఆర్డిఓ ఆఫీస్ ముందు 11వ వార్డు ప్రజలు ధర్నా



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 23: జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని 11వ వార్డ్ ప్రజలు మా ఓట్లు 22 వార్డులో ఎలా పోతాయి అని ధర్నాకు దిగారు. ఓట్ల డిలిమిటేషన్ పేరుతో విచ్చలవిడిగా ఎన్ని ఓట్లు అయితే అన్ని వివిధ వార్డులలో చేర్చి వార్డుల అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తున్న అధికారులు డీలిమిటేషన్ పేరట భర్త ఓటు ఒక దాంట్లో భార్య ఓటు ఒక దాంట్లో అనే చందంగా విచ్చలవిడిగా వందల సంఖ్యలో 300 పైగా ఓట్లు వివిధ వార్డులలో వెళ్లడం జరుగుతుంది. కాలనీ హద్దులతో సంబంధం లేకుండా ఎక్కడో మధ్యలో నుండి ఇంటి నెంబర్లు అందులో నుండి ఓట్లు వివిధ వాటిలోకి వెళ్లడం వలన ఇది ఒక పద్ధతిలో జరగడం లేదు కాలనీవాసులు అందరూ వ్యతిరేకిస్తున్న పని కూడా అదేది పట్టించుకోకుండా వారి ఇష్ట రాజ్యాంగ ఓట్లను వివిధ వార్డులలో కడుపడం జరుగుతుంది. దీనివలన కాలనీల అభివృద్ధి అనేది జరగడం లేదు కావున కాలనీవాసుల వినతిని దృష్టిలో పెట్టుకొని వారి యొక్క ఆలోచనలు కూడా పరిగణలోకి తీసుకొని ఈ డీలిమినేషన్ కార్యక్రమాలు చేపట్టాలి. ఎందుకంటే డీలిమినేషన్ అనేది అభివృద్ధి చెయ్ జరగడానికి అంతేగాని అభివృద్ధి గి ఆటంకం కాకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ప్రజలు పాల్గొన్నారు..

## తాహసిల్దార్‌కు వినతి



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో గత అనేక సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యల పరిష్కారించాలని కోరుతూ దువ్వక రావిన్ తన మిత్ర బృందంతో కలిసి తహసీల్దార్ నాగార్జునకు వినతి పత్రం అందజేశారు ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,మినీ స్టేడియం,హైదర బాద్ ,బొంబాయి బస్సు పునరుద్ధరణ ,పూర్తీ సౌకర్యాలు కలిగిన బస్సు స్టేషన్ మరియు అంగడి బజార్ లో బస్ సెల్డర్ ,ఇట్టి సమస్యలు గత అనేక సంవత్సరాలుగా ,ప్రజా సంఘాల నాయకులు ఉద్యమించినప్పటికిని స్పందన కరువైనది గత అనేక సంవత్సరాలు ప్రజల సమస్యలు పరిష్కకరం నోచుకోకుండా ఉన్న సమస్యలు అగ్నిమాపక కేంద్రం లేక అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు భారీగా ప్రజలు నష్ట పోతున్నారు ,డిగ్రీ విద్యా అందుబాటులో లేక అనేక విద్యార్థులు ఉన్నత విద్యా అందడం లేదు చదువు మధ్యలోనే మానేస్తున్నారు,కాగ దాదాపు మండలం నుండి యాభై శాతంకు పైగా విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరా బాద్ నగరంలో ఉన్నారు వారి రాకపోకల నిమిత్తం హైదరాబాద్ బస్సు అత్యవసరం మరియు బాబాయి లాంటి నగరంలో ఆస్తులు ,చుట్టరికాలు ,వివిధ పనులకోసం బాబాయి తరుచుగా వెళ్లి వస్తుంటారు కాగ తక్షణమే ఇట్టి రెండు నగరాల బస్సులు పునరుద్ధరించగలరు మరియు పూర్తీ సౌకర్యాల బస్సు స్టేషన్ ను మరియు అంగడి బజార్ లో బస్సు సెల్దార్ నిర్మాణం చేయించగలరు మరియు రెండు కోట్ల రూపాయల పది లక్షల రూపాయలు నిధులు రాగ సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా అసంపూర్తి నిర్మాణం గానే ఉంది ఇట్టి సమస్యల్ని తక్షణమే పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఆయనతోపాటు యువత పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

మాడుగులపల్లి,జనవరి 23(వాయిస్ టుడే): దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో మాడుగులపల్లి మండలం చిరుమర్తి, పుచ్చకాయల గూడెం,గుర్రప్ప గూడెంలో గల అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ ఆదేశానుసారం వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాన్ని సూపర్వైజర్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా చిరుమర్తి గ్రామ సర్పంచ్ కూరెళ్ళ నాగమణి వెంకట చారి, పుచ్చాకాయల సర్పంచ్ రాయరాపు ఉమారాణి వెంకన్న,గుర్రప్ప గూడెం సర్పంచ్ పందిరి మారయ్య లు హాజరయ్యారు అనంతరం సూపర్వైజర్ నాగమణి సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అక్కడ పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు కథలు పాటలు నేర్పిస్తారని అన్నారు. అలాగే ఎల్కేజీ యూకేజీ పాఠాలు కూడా చెపుతారని తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్ స్థానిక గ్రామ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ జనవరి 23(వాయిస్ టుడే): మిర్యాలగూడ బంగారుగడ్డ 31 (వార్డు) కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లగంతుల నాగభూషణం తల్లి అయిన నల్లగంతుల మల్లమ్మ నిన్న సాయంత్రం వృద్ధాప్యంలో తుది శ్వాస విడిచారు.. అదేవిధంగా 27వ వార్డు శాంతినగర్ కు చెందిన వాలుగొండ రాములమ్మ నిన్న సాయంత్రం వృద్ధాప్యంలో తుది శ్వాస విడిచారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ బంగారుగడ్డ, శాంతినగర్ కు చేరుకొని మల్లమ్మ, రాములమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయన వెంట సీనియర్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ,అన్నభీమోజు నాగార్జున చారి, ,మగ్దూం పాషా, వింజం శ్రీధర్, మాజిద్, చాంద్ పాషా, కుర్ర చైతన్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి.షోయబ్,, ,ఎర్రమళ్ళ దినేష్, రేబెల్లి లోహిత్, రేబెల్లి శ్రీజ, దోనేటి సైదులు, కోల రామస్వామి, పునాటి లక్ష్మీనారాయణ, కోల నాగరాజు, నూనె రవి, పోగుల నవీన్, , సతీష్, శివ, ఉపేందర్ చాంద్ పాషా, జమీర్, చోటు, నాగభూషణం , రాములమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండకల్ గ్రామంలో వింత ఘటన రైతు పొలంలో అకస్మాత్తుగా కుంగిన భూమి



చేవెళ్ల...జనవరి 23(వాయిస్ టుడే)రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో శుక్రవారం ఉదయం వింత ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఓ రైతు రోజువారీ పనుల నిమిత్తం తన పొలానికి వెళ్లగా, భూమి సుమారు 5 ఫీట్ల వెడల్పు, 3 ఫీట్ల లోతుకు కుంగిపోయి ఉండటాన్ని గమనించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని భూమి కుంగిన ప్రాంతాన్ని ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఇది భూకంప ప్రభావమా? లేక పాత బోరు బావి లేదా భూగర్భంలో ఖాళీలు ఉండటమే కారణమా? అంటూ ప్రజలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. భూమి అకస్మాత్తుగా కుంగిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఘటనకు గల అసలు కారణం ఏమిటో తెలుసుకునేందుకు అధికారులు పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## 11వ శతాబ్దం శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం సన్నిధిలో సినీ హీరో సుమన్ ప్రత్యేక పూజలు

చేవెళ్ల...జనవరి 23(వాయిస్ టుడే)శంకర్? పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దపు మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శుక్రవారం సినీ హీరో సుమన్ ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయనకు అర్చకులు వేద అశ్వీరచనం




అందజేశారు. ఆలయ ధర్మకర్త వీడియోరావు, ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, డబ్బింగ్ ఆర్టిస్ట్ కృష్ణవేణి, హీరోని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ పురాతన శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో అనుభూతినిచ్చిందని తెలిపారు. మరల సమయం చూసుకొని కుటుంబ సభ్యులతో కలిసి శివాలయానికి వచ్చి స్వామివారికి అభిషేకం చేసుకుంటానని పేర్కొన్నారు. కాలభైరవుడి ముందు గల కోరిన కోరికలు తీర్చే రాయిని హీరో సుమన్ దైవ భక్తితో పట్టుకోగానే కుడి వైపు తిరిగింది. భక్తులు, ఆయన అభిమానులు ఒక్కసారిగా సుమన్ ను చూడగానే హీరోతో ఫోటోలు దిగి ముచ్చటపడ్డారు. అన్నదాన సత్రంలో ఆలయ నిర్వాహకులతో కలిసి భోజనం చేసి నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు.

## గాలిపటం ఎగరేస్తుండగా బాలుడికి కరెంట్ షాక్... తీవ్ర గాయాలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు....

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు సాయంకాలం సమయంలో కాంసాని ప్రవీణ్ అనే బాలుడు మూడంతస్తుల భవనంపై గాలిపటం ఎగరేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి ప్రమాదానికి గురయ్యాడు . వెంటనే అక్కడ ఉన్న స్థానికులు అప్రమత్తమై బాలుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి వివరాల్లోకి వెళితే పందిళ్ళ గ్రామానికి చెందిన కాంసాని మూర్తి కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు అతని భార్య జ్యోతి హుస్నాబాద్ కు వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది ఆమెకు ముగ్గురు కుమారులు అందులో చిన్నవాడైన కంసాని ప్రవీణ్ తన తల్లి కూలికి వెళ్ళిన సమయంలో మూడంతస్తుల భవనం పైకి ఎక్కి గాలిపటం ఎగరేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది అయితే కంసాని ప్రవీణ్ వయసు 12 సంవత్సరాలు బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు తండ్రి లేకున్నా ఏ లోటు లేకుండా పెంచిన తల్లి కొడుకు విద్యుత్ షాకుకు గురికావడంతోఒక్కసారిగా ఆ తల్లి గుండెలు పగిలేలా విలపించింది ఆమె ఏడుపును చూసి ఆసుపత్రి ప్రాంగణం మొత్తం కన్నీటి పర్యంతంఅయ్యారు. మెరుగైన చికిత్స కోసం బాలుడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి 108 లో తరలించారు.



## రిపబ్లిక్ డే సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు..

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.జనవరి 23 : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్?ను స్థానిక న్యాయవాదులు ఐక్యతతో నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్జి నాగేశ్వరరావు హాజరై క్రికెట్ టోర్నమెంట్?ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... న్యాయవృత్తిలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, ఇలాంటి టోర్నమెంట్?లు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.

ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మొత్తం మూడు జట్లు పాల్గొనగా,ప్రతి మ్యాచ్‌ను 10 ఓవర్ల ఫార్మాట్‌లో నిర్వహించారు. న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని క్రీడాభిమానులను ఆకట్టుకునేలా ఆటతీరును ప్రదర్శించారు. టోర్నమెంట్ మొత్తం క్రీడాస్ఫూర్తితో సాగగా,ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు. ఆటలు ఆడడంతో మనకి ఆరోగ్యంగా ఉంటాడు. పూర్వకాలంలో మన పెద్దలు చెప్పిన విధంగానే మనం పాటిస్తే మన అంతా మించిన వారు ఎవరు ఉండరు అని అన్నారు. చివర్లో విజేత జట్టుకు అభినందనలు తెలియజేస్తూ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ జడ్జి అరుణ్ కుమార్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాంతి మోహన్ రెడ్డి,ఆనంద్ గౌడ్,ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



## మామడలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన గాయిద్ పల్లి మాజీ ఎంపీటీసీ రాథోడ్ రాందాస్

నిర్మల్ జనవరి 23 (వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి) : నిర్మల్ జిల్లాలోని మామడ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని గాయిద్ పల్లి మాజీ ఎంపిటిసి రాథోడ్ రాందాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్, జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం, బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్, ఏ వై ఎస్ మామడ మండల అధ్యక్షులు దేవుళ్ళ మధు, మామడ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అలుగునూరి నరేందర్, చిలుక సుధాకర్, కప్పకంటి సురేష్, తలారి రాజేశ్వర్, తలారి బండన్న, గ్రామ సర్పంచు, మాజీ సర్పంచులు నల్ల లింగారెడ్డి, బాపయ్య, రత్నయ్య, మోతే రాజన్న, వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరికి తెలియపరచాలని అన్నారు. ప్రజలందరూ అంబేద్కర్ జాడలను నడవాలని తెలిపారు.



## కళానగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ వసంత పంచమి వేడుకలు

మెట్టుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.జనవరి 23: జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని వసంత పంచమి సందర్భంగా కళానగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి చింతకుంట శ్రీ సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి పూజపాధులు శ్రీ విశ్వక తీర్థ స్వాముల వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రస్తుతం విద్యతో పాటు సంస్కారాన్ని అందించే సంస్థ శ్రీ సరస్వతి విద్యాపీఠం అనుబంధంగా నడుస్తున్న పాఠశాల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇక్కడ చదివినటువంటి విద్యార్థులు విద్యతోపాటు ఉన్నత సంస్కారాలు కలిగి ఉంటారని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని పిల్లల్ని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో చదివించాలని వారు వచ్చినటువంటి తల్లిదండ్రులను ఉద్దేశించి చెప్పారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల గౌరవ అధ్యక్షులు డాక్టర్ గంగా సాగర్, అక్షరాభ్యాస,చీఫ్ గెస్ట్ ప్రముఖ నేత్రవద్యాలు డాక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యక్షులు బెజ్జరపు మురళి,కార్యదర్శి గాజంగి రామకృష్ణ, రవితేజ,ధనరాజ్,అధ్యక్షులు తుక్కారం, డాక్టర్ హనుమాన్లు, పి.లక్ష్మణ్,పి.శ్రీనివాస్,సుధాకర్, నర్సయ్య,మాతాజీలు మొదలైనటువంటి వారు పాల్గొన్నారు. శాంతి మంత్రంతో కార్యక్రమం ముగిసింది.

## నాగార్జునసాగర్‌లో వసంత పంచమి వేడుకలు

నాగార్జునసాగర్ జనవరి 23 వాయిస్ టుడే ప్రతినిధి: పైలాన్ కాలనీలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా దేవాలయ అర్చకులు శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు చిన్నారులకు అక్షరాభ్యాసాలను నిర్వహించారు ఈరోజు ప్రత్యేకంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కూడా ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో హర్షిత , చెరుపల్లి సతీష్, కుకుడాల మల్లికార్జున రావు, నరేష్ పాల్గొన్నారు.



# హుస్నాబాద్ పురపాలక సంఘంపై కాషాయ జెండా ఎగరవేయాలి

## బిజెపి ఎన్నికల ఇంచార్జ్ కూరపాటి విజయకుమార్




హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు హుస్నాబాద్ పట్టణంలోని వి ఎల్ గార్డెన్లో భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సమావేశం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అధికసంఖ్యలో గెలిపించాలని ముఖ్యఅతిథిగా హాజరైన కూరపాటి విజయ్ కుమార్ హుస్నాబాద్ పట్టణ ప్రజలను కోరారు భారత దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్నదని ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామి దేశంగా మోడీ గారి నాయకత్వంలో ఎదుగుతున్నదని సామాన్య ప్రజల నుండి శాస్త్రవేత్త వరకు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన చేస్తూ దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న గొప్ప నాయకుడు మన నరేంద్ర మోడీ 75 సంవత్సరాల సుదీర్ఘ స్వాతంత్ర చరిత్రలో ఇతర దేశాల ముందు మోకరిల్లిన భారతను తలెత్తుకొని ఆకాశంలో చూసేలా గౌరవాన్ని నిలబెట్టిన నరేంద్ర మోడీ కి ప్రతి పౌరుడు మద్దతు అందించాలని అన్నారు గ్రామాలు పట్టణాలు నగరాలు నేడు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెల్లడానికి కారకుడు నరేంద్ర మోడీ అన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్న మన పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ నాయకత్వాన్ని బలోపేతం కావాలంటే హుస్నాబాద్ లో బిజెపి అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేదని పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యాల గురవుతున్నారని మెరుగైన పరిపాలన కోసం బిజెపికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులలో బిజెపి కార్యకర్తలు అందరూ ఐక్యంగా కలిసికట్టుగా పనిచేసే హుస్నాబాద్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు హుస్నాబాద్ పట్టణ ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఒకసారి మున్సిపల్ పీఠం అందిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని ప్రజలు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సెన్సార్ బోర్డు సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తోట స్వరూప, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్ సీనియర్ బిజెపి నాయకులు కొత్తపల్లి అశోక్, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు విద్యాసాగర్ గుత్తికొండ విద్యాసాగర్, రాయికుంట చందు, తగరం లక్ష్మణ్, తోట సమయ్య, పెందోట భూశంకర్ చారి, ఇలాందుల్ల తిరుపతి, బుడిగ వెంకటేష్ ఆషాడ శ్రీనివాస్ పోలోజు రవీందర్, భోగ మహేశ్కర్, మల్లం ప్రశాంత్, ఎర్రబెల్లి ప్రశాంత్, వడేపల్లి లక్ష్మయ్య,కొంకటి కిషోర్, నందకుమార్, గౌరవేణి మణెమ్మ ఉతిరుపతి, దొంతరాబోయిన తిరుపతి తదితరులు పాలుగోన్నారు.



## హుస్నాబాద్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేశారు

**మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబుపై గిరిజన విద్యార్థి సంఘం ధ్వజం..**

**స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు...**

**తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి: గుగులోత్ తిరుపతి నాయక్...**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. తన రాజకీయ స్వార్థం కోసం హుస్నాబాద్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి, ప్రజలకు తీరని అన్యాయం చేసిన మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ తక్షణమే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు బిజెపి మండల ముఖ్య నాయకులు గుగులోత్ తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రధాన కేంద్రంగా ఉన్న హుస్నాబాద్?ను గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల మనోభావాలకు విరుద్ధంగా సిద్దిపేట జిల్లాలో కలిపారని విమర్శించారు. నియోజకవర్గాన్ని సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల పరిధిలోకి విడగొట్టడం వల్ల ప్రజలు ప్రభుత్వ మరియు రాజకీయ పనుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉండకుండా హనుమకొండలో నివాసం ఉంటూ కేవలం తన ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే సతీష్ కుమార్ ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు.

గత పదేళ్లలో నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం తన అనుచరులకు వత్తాసు పలుకుతూ గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించారని మండిపడ్డారు. హుస్నాబాద్ ప్రజల అభివృద్ధిని కాంక్షించి, తక్షణమే ఈ నియోజకవర్గాన్ని తిరిగి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలిపేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులతో సంప్రదింపులు జరిపి తన గత తప్పిదాన్ని సరిదిద్దుకోవాలని హితవు పలికారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసినందుకు ఆయన బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు దైదా కృష్ణకు (కిట్టు) శుభాకాంక్షలు తెలిపిన యువనేత సిద్దార్థ



మిర్యాలగూడ జనవరి 23(వాయిస్ టుడే) : మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న రమ హాస్పిటల్?లో ఇటీవల కృష్ణకు (కిట్టు) కుమారుడు జన్మించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే సతీమణి నల్లమోతు జయ, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థ తో కలిసి హాస్పిటల్?కు వెళ్లి నూతన శిశువు ఆరోగ్య క్షేమాలను, తల్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కృష్ణ దంపతులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ తల్లి--బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అయన వెంట దుర్గంపూడి నారాయణరెడ్డి, నల్లమోతు సాంబశివరావు, పద్మశెట్టి కోటేశ్వరావు , తుమ్మల ఫణి కుమార్, ఎండి సోయాబ్, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల బరిలో యువ నాయకుడు గండు అంజి యాదవ్



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్ ఎ జనవరి 22 : జిహెచ్ఎంసి పరిధిలోని చెంగిచెర్ల సర్కిల్, 12వ డివిజన్ నుంచి యువ నాయకుడు గండు అంజి యాదవ్ స్థానిక ఎన్నికల బరిలో నిలవడానికి సిద్ధమవుతున్నారు. చెంగిచెర్ల రాజేష్ కాలనీకి చెందిన స్థానిక బిడ్డగా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, పరిష్కార దిశగా కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. డివిజన్‌లో నెలకొన్న రహదారుల సమస్యలు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అభివృద్ధి పథంలో రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. “జీవితంలో పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు. అదే నమ్మకంతో ప్రజల సేవనే ధ్యేయంగా తీసుకొని రాజకీయాల్లోకి వస్తున్నాను. చెంగిచెర్ల 12వ డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లవేళలా మీ వెన్నంటి నిలబడి పనిచేస్తాను” అని గండు అంజి యాదవ్ తెలిపారు. స్థానిక యువత, మహిళలు, వృద్ధుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని ప్రజలతో నేరుగా మమేకమై పనిచేసే నాయకుడిగా నిలవాలన్నదే తన ఆశయమని చెప్పారు. తనపై విశ్వాసం ఉంచి ఆశీర్వదించాలని చెంగిచెర్ల ప్రజలను ఆయన హృదయపూర్వకంగా కోరారు.

# గంగపుత్ర నూతన పాలకవర్గ కమిటీ నియామకం



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.జనవరి 23: జగిత్యాల జిల్లా మెటుపల్లి మండల గంగపుత్ర సంఘాల పాలకవర్గ కమిటీ కాల పరిమితి ముగియడంతో శుక్రవారం నూతన పాలకవర్గ కమిటీ నియామకం జరిగింది. జిల్లా అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో వెల్లుల గ్రామంలోని స్థానిక మత్స్య సహకార సంఘ భవనంలో ఈ నియామకం జరగగా,ఈ కార్యక్రమానికి మెట్పల్లి మండలంలోని 10 గ్రామాలకు చెందిన మత్స్యకారులు హాజరయ్యారు. ఈ మేరకు పల్లికొండ ప్రవీణ్ మాట్లాడుతూ.... మత్స్యకారులు తమ వృత్తిపరమైన సమస్యలపై ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి ఏకతాటిగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పాలకవర్గ కమిటీ నియామకంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గంగపుత్రుల మధ్య పరస్పర సహకారం నెలకొంటుందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తమ రాజకీయ స్వలాభం కోసం తెలంగాణ మత్స్యకారులను అణచివేతకు గురి చేసిందని, వారు రాజేసినా కులాల కుంపటి మత్స్యకారుల మనుగడను ప్రశ్నార్థకం చేసిందని మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వంలోనూ గంగపుత్రుల పరిస్థితి దయనీయంగానే ఉందని, మునుముందు వృత్తిపరమైన సమస్యలపై ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి గంగపుత్రులు ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. అనంతరం మండల నూతన పాలకవర్గ కమిటీని ఏర్పాటు చేయగా అధ్యక్షుడిగా కంతి హరికుమార్ ఉపాధ్యక్షుడిగా పర్రె శంకర్ ప్రధాన కార్యదర్శిగా పల్లికొండ భూమేష్ కార్యదర్శి ఎల్లా రవి ఉట్కూరి శ్రీధర్ కోశాధికారి బట్టు రఘు సహాయ కార్యదర్శి మైదారం రంజిత్ మంచాల జలపతిలను నియమించడమైంది కాగా కమిటీ లీగల్ అడ్వైజర్ గా పల్లికొండ అరవింద్ ముఖ్య సలహాదారుగా పల్లికొండ ప్రవీణ్ ఎంపికయ్యారు కాగా నూతన పాలకవర్గ కమిటీని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్లుల గ్రామ స్థానిక సంఘ సభ్యులు లక్కంపల్లి మధుసూదన్, దేవని శ్రీనివాస్, మూట రమేష్,రాజేష్,అశోక్, బొబ్బిలి శంకర్,టేల రాజయ్య, చిన్న రాజయ్య,చిన్నలింబద్రి, భాస్కర్,మూట శేఖర్,కంతి సత్యనారాయణ,నరేందర్,శంకర్, ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగుల తో పాటు సంఘ ప్రముఖులు స్పోకెన్ ఇంగ్లీష్ రాజ్ పాల్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన గంగపుత్రులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి జాతర సక్సెస్ చేద్దాం

## ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ, వాయిస్ టుడే: ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభం కాబోయే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో పోలీస్,ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశాన్ని శుక్రవారం వరంగల్ కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా గత జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, కారణాలతో పాటు పోలీస్ మరియు ఆర్టీసీ సంయుక్తంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతర ఆర్టీసీ శాఖ చేసిన ఏర్పాట్లపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయ భాను పోలీస్ కమీషనర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మేడారం తరలి వస్తున్న భక్తుల రద్దీని గమనిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని,మేడారంకు వెళ్లే మార్గంలో బస్ నిలిపివేసి ప్రయాణికులకు టికెట్లు జారీ చేయవద్దని,గతంలో సమస్యలు సృష్టించిన డ్రైవర్ల విధుల్లోకి తీసుకోవద్దని,డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ఒక వేళ బస్ బ్రేక్ డౌన్ అయితే రోడ్డుపై నిలిచిన పోయిన బస్ ను తక్షణమే మరమ్మత్తు చేసే విధంగా టెక్నీషియన్లను అందుబాటులో ఉండే విధంగా క్యాంప్ లను ఏర్పాటు చేయాలని, బస్సులను రోడ్ల ఇరువైపులా నిలిపివేయవద్దని, బస్టాండ్ నుండి బయలుదేరే బస్సులు ఎక్కడ ఆగకుండా మేడారం బస్టాండ్ లో మాత్రమే బస్ ఆగుతుందన్నారు. కావున భక్తులు కాలకృత్యాలు తీర్చుకొని తినుబండారాలు తమ తెచ్చుకోవాలని బస్టాండ్ లో అధికారులు విస్తృతం ప్రచారం చేయాలని సీపీ ఆర్టీసీ అధికారులకు వివరించగా హన్మకొండ బాలసముద్రం నుండి జాతరకు వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా నగరంలో ఏదైనా ట్రాఫిక్ అంతరాయం కలిగితే జాతరకు వెళ్లే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల నుండి తరలించేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవసిందిగా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్,దార కవిత, ఆర్టీసీ, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి,జానీ నర్సింహులు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్.ఎం లు భానుకిరణ్, మహేష్, డిపో మేనేజర్లు రవి, చందర్, అర్పిత, ధర్మాసింగ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి,వెంకన్న,సుజాత ఇతర పోలీస్ అధికారులు,ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లు బాధ్యతగా వాహనాలు నడపాలి

### ఝరాసంగం ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్

ఝరాసంగం జనవరి 23 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట 'అరైవ్ అలైవ్' కార్యక్రమం లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్?ఐ క్రాంతి కుమార్ పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలాంటి చర్యలు డ్రైవర్?తో పాటు ప్రయాణికుల ప్రాణాలకు కూడా తీవ్రమైన ప్రమాదం కలిగిస్తాయని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడం తమ ప్రథమ బాధ్యతగా భావించాలని సూచించారు. అదేవిధంగా ఆటోల్లో అధిక ప్రయాణికులను ఎక్కించకూడదని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వాహనాల స్వాధీనం, భారీ జరిమానాలు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రైవర్లు తమ కుటుంబాలను గుర్తుచేసుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్?ఐ సిబ్బంది, స్థానిక పోలీసులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## నందికొండ మున్సిపల్ కమిషనర్‌గా అశోక్ రెడ్డి బాధ్యతలు

నాగార్జునసాగర్ జనవరి 23 వాయిస్ టుడే ప్రతినిధి : నందికొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్?గా అశోక్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ నుండి ఆయన నందికొండకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించరు అనంతరం నేరేడుచర్ల నుంచి బదిలీపై వచ్చిన కమిషనర్‌కు మున్సిపల్ అధికారులు, సిబ్బంది,పట్టణ ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు,ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి సాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు,బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నందికొండ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు,ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తానని అన్నారు,పట్టణంలోని ప్రతి వార్డులో పారిశుధ్యం,డ్రైనేజీ వ్యవస్థ మరియు తాగునీటి సరఫరాపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు,ప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకమైన వేగవంతమైన పాలన అందిస్తామని స్పష్టం చేశారు.మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్ రావు,సైదారావు,కార్యాలయ అధికారులు మహేష్,బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కౌటిల్యాస్ సెంట్ ఆమెన్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు




వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 23 : కరీమాబాద్ న్యూ కౌటిల్య సెయింట్ ఆమెన్ హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ అమ్మవారి జన్మ నక్షత్రం అయినటువంటి వసంత పంచమి రోజున పుణ్యస్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించడం తీర్థప్రసాదాలను విద్యార్థులకు అందించి వేద ఆశీర్వచనాలను అందించడం తృప్తినిస్తుందని ఆమె అన్నారు. వసంత పంచమి రోజున ప్రారంభించే పనులు పూర్తిస్థాయిలో మంచి ఫలితాలను ఇస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏ వి వి కళాశాలలో ఓటర్ల వ్యాసరచన వకృత్వ చైతన్య కార్యక్రమం

### పాల్గొన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి



16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమం మరియు వకృత్వ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. 18 సంవత్సరాల వయస్సు పూర్తయిన వయోజనులు నూతన ఓటర్లుగా నమోదవడానికి కృషి చేయాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలోని ఏవీవీ జూనియర్ కళాశాల మరియు శ్రీమేధ జూనియర్ కళాశాలల్లో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ పోటీలను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర పలు కళాశాలల్లో వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన అలాగే వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ఆలోచనలను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సం. జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్త ఓటర్లను సన్మానించడం, ఎపిక్ కార్డుల జారీ, ప్రతిజ్ఞ నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సర్టిఫికేట్లు, బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్ల ఎస్. సంజీవ, వీరన్న, ఎన్నెస్సెస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస రావు, బరుపాటి గోపి ,డాక్టర్ శ్రీధర్ తదితర అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## బి వి పి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి

వరంగల్ ( వాయిస్ టుడే) జనవరి 23 : భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హన్మకొండ కె.ఎల్.ఎన్. రెడ్డి కాలనీ డెఫడెల్స్ హైస్కూల్లో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పుల్లదండ వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు వక్తలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్యో ద్యమంలో బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాన్ని గుర్తు చేసారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా భారత దాస్య శృంఖలాలు ఛేదించడానికి, తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు" డా.డి. సుధీర్ కుమార్, కె. సత్యనారాయణ డెఫడైల్ స్కూల్ కరస్పాండెంట్ వి.సి. రామారావు, చంచల్ అగర్వాల్ వివేకానంద్ ప్రసాద్ డా.స్నిగ్ధ, ప్రో. రామన్న, పింగిళి ప్రవీణ్ కుమార్, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నరు. ఈ కార్యక్రమనికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరైనారు.



## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

గన్నవరం గన్నవరంమండల పరిధిలోని బిబి గూడెం గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోలవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. కేకులు కట్ చేసి టపాసులతో మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్య ఐటి మానవ వనరుల అభివృద్ధి మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా లోకేష్ గారి పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం గర్వకారణం అన్నారు. తెలుగుదేశం పార్టీ అన్న ఎన్టీఆర్ పెట్టిన నాటి నుంచి ఆ పార్టీని బడుగు బలహీన వర్గాలకు అంకితం చేసిన ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు తన తనయుడు ఆ పార్టీకి ఎంతో సేవలు చేసి ప్రజలకు ఆదరణగా నిలబడ్డారని ఈరోజు మంత్రి నారా లోకేష్ పుట్టినరోజులు వేడుకలు చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అంతేకాకుండా నేను గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా గ్రామానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కాట్రు రాజేష్, క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల సూర్య ప్రకాష్, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మాచినేని సుధీర్, పార్టీ నాయకులు బొడ్డపాటి హేమ రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుజ్జర్లపూడి వెంకటేశ్వరరావు, బోయపాటి సూరిబాబు, బొడ్డపాటి శ్రీనివాసరావు, బొర్రా శ్రీనివాసరావు, ముసునూరి నాగేశ్వరరావు, వేమూరి ఖాళీ కృష్ణ, మాచినేని నాగేశ్వరరావు, బిజెపి నాయకులు పోలవరపు అనీల్,జనసేన గ్రామ నాయకులు తాటి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## మూడు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరాలి

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి


మక్తల్ జనవరి 23 వాయిస్ టుడే ప్రతినిధి : మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మక్తల్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ ఎన్నికలలో అందరూ సమిష్టిగా కృషి చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని,టికెట్ ఎవరికి వచ్చినా సరే అందరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ ఎన్నికలలో లాగానే మున్సిపల్ ఎన్నికలలో కూడా మన సత్తా చాటాలని,పిలవగానే వచ్చిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వివిధ గ్రామాలకు సంబంధించిన సర్పంచులకు మరియు ఉపసర్పంచ్ లకు గ్రామ పాలన విషయంలో రాజీ పడొద్దు అని సూచించారు.గెలుపొందిన సర్పంచులందరికీ శాలువాతో సన్మానించిన చిట్టెం. కార్యక్రమంలో చిట్టెం సుచరిత రామోహన్ రెడ్డి గారు,మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మక్తల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, బి. ఆర్ .ఎస్ , పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు ,మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ రవికుమార్ ,శ్రీనివాస్ గుప్తా, మాజీ కౌన్సిలర్, అన్వర్, ఆస్కార్ అలీ, వన్నెకర్ రాజు, ఈశ్వర్ యాదవ్, రాజు, సర్పంచ్, గాల్ రెడ్డి,నరసింహారెడ్డి, చిట్యాల మారుతి గౌడ్,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సమాజంలో జర్నలిస్టుల పాత్ర గొప్పది

## జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

### పాల్గొన్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ నాయకులు



వాయిస్ టుడే, హనుమకొండ: నేటి సమాజంలో ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారదిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల 2026 డైరీని కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించారు. శుక్రవారం హనుమకొండ సుబేదారిలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండాలని..అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ,యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం,జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి సాయిరాం,డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్దన్,ఎం.ఏ నయీం,జిల్లా కార్యవర్గ సభ్యులు పులికంటి రాజేందర్,అల్లె రామారావు,ఎం.ఎ వాజీద్,తాళ్ల రవి,ఎండి. ఖాదర్ పాషా,నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

# డ్రైవర్ల సంక్షేమాన్ని పర్యవేక్షించడానికి అవగాహన సదస్సు



జమ్మికుంట జనవరి 23 (వాయిస్ టుడే): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శుక్రవారం జమ్మికుంట లారీ అసోసియేషన్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వేణు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని ఆయన అన్నారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు మరియు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు ప్రమాదాల నివారణ మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులను వివరించే పోస్టర్లు ఏర్పాటు, డ్రైవర్ ఒక వ్యక్తిగత అనుభవం కాకుండా సామాజిక బాధ్యతగా వాహనం నడిపే వారందరూగా గుర్తించబడాలి అన్నారు. రహదారి భద్రత నియమాలను సక్రమంగా పాటించడమే రహదారి ప్రమాదాల నివారణకు ముఖ్యమైన మార్గం. అందుచేత వాహనాదారులు యాజమాన్యంలో డ్రైవర్లు రహదారి భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపడం మరియు సెల్ ఫోన్ తో మాట్లాడుతూ నడపకూడదని తెలియజేశారు. వాహనము మలుపు తిరుగుతున్నప్పుడు నిలుపు ఉన్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలి. ముందు వెళ్లే వాహన డ్రైవరు గారి ఇవ్వనిచో వాహనము దాటుటకు ప్రయత్నించకండి. కదులుతున్న వానని ఎక్కడం కానీ దిగడం కానీ చేయకూడదు. రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు హెడ్లైట్ డిమ్ చేయాలి. ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్ ను గమనించి సహనముతో దాటాలి. క్షేమంగా చేరుటకు ఏకైక మార్గం. తడిగా ఉన్న ఆయిల్ ఉన్న ఇసుక దుమ్ము బురద రోడ్డుపై వేగంగా వెళ్ళుట ప్రమాదకరం. రోడ్డు నిబంధనలు సూచనలకు డ్రైవర్లకే కాదు కుండా పాదాచారుల కూడా వర్తింపచేస్తాయి. పాదాచార్యులు రోడ్డుకు ఇరువైపులా చూసి వాహనము రానప్పుడు జీబ్రా లైన్లో వద్దనే రోడ్డును దాటాలి. నిర్ధారిత స్థలంలో మాత్రమే వాహనాన్ని పార్కింగ్ చెయ్యాలి.మార్గం రాత్రి వేళలో వాహనాన్ని నిలిపించినప్పుడు పార్కింగ్ లేటు తప్పనిసరిగా వెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ డ్రైవర్లు మరియు క్లీనర్లు రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యాలను కాపాడుకోవాలి

తొర్రూరు, జనవరి23 వాయిస్ టుడే: నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ పాటించాలని,ఆరోగ్యాలను కాపాడుకోవాలని మాజీ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ నాయకుడు తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని 2వ వార్డులో మాజీ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో వరంగల్ అజర ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ మోనిషా లు షుగర్,బరువు, హిమోగ్లోబిన్, బీపీ, మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో ఆరోగ్యం పై దృష్టి సారించాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. ఆహార నియమాలు పాటించాలని,ఆరోగ్యమే అసలైన సంపదని,సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే శారీరక,మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని అన్నారు.

మితాహారం,వ్యాయామంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని,మంచి ఆరోగ్యానికి ఆహార అలవాట్లే ప్రధానమని,ఆహార అలవాట్లు,ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య రక్షణకు సంబంధించిన సలహాలు ఇవ్వడమే కాకుండా సమతుల్య ఆహారం తీసుకోవడం,వ్యాయామం చేయడం,శుభ్రమైన నీరు త్రాగడం వంటి అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అజర హాస్పిటల్ సీనియర్ మార్కెటింగ్ ఏరియా మేనేజర్ తరాల సందీప్,కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్,తూర్పాటి రాంబాబు,చంటి,షబీర్ తదితరులు పాల్గొన్నారు.



## కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం

### పాల్గొన్న కార్పొరేటర్,రైల్వే ఉద్యోగులు,పోలీస్ అధికారులు

కాజీపేట (వాయిస్ టుడే): కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం కాజీపేటలోని ఎలక్ట్రిక్ లోకో షెడ్ లో రైల్వే ఉద్యోగుల నడుమ అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్,సేఫ్టీ ప్రికాషన్స్,సిగ్నల్ క్రాసింగ్, డ్రైవింగ్ లైసెన్స్,ఆర్.సి బుక్ గురించి పోలీసులు వివరించారు. టు వీలర్ మరియు ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యపానం తాగరాదని,టూవీలర్ నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ప్రమాదాలకు గురికావద్దని, కుటుంబంలో పెద్దవాడు సంపాదించే పెద్దలు మంచిగుంటేనే ఆ కుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందని,పిల్లలకు వాహనం ఇచ్చినప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ ధరించి ఉంటేనే వాహనం ఇవ్వాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను అనుక్షణం గమనిస్తూ ఉండాలని,చెడు మార్గంలో పోనీయకుండా చూసుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని,సెల్ ఫోన్ లో మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయరాదని పోలీసులు రైల్వే కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 63 డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలీ, లా అండ్ ఆర్డర్ సిఐ సుధాకర్ రెడ్డి,ట్రాఫిక్ సిఐ వెంకన్న,కాజీపేట ఎస్సై నవీన్,ఈ.ఎల్.ఎస్ అధికారులు, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి వేడుకలు

### విద్యార్థులకు నోట్ బుక్ లు పెన్నులు సీట్లు పంపిణీ

### సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని దేశ్ ప్రేమ్ దివస్ గా పాటిద్దాం – ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్

హుజురాబాద్ జనవరి 23 (వాయిస్ టుడే): రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహోన్నతమైన వ్యక్తి , నిష్కలంక దేశభక్తుడు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ లు పెన్నులు సీట్లు పంపిణీ చేశారు. అనంతరం సూర్య కిరణ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ నెలకొల్పి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ముప్పు తిప్పలు పెట్టాడని 11 సార్లు ఆంగ్లేయుల చేత జైలులో బంధించబడ్డప్పటికీ పోరాటపటిమను వీడకుండా స్వాతంత్రం ఇచ్చేది కాదు తీసుకునేది అని చెప్పి ఈ దేశం కోసం మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్రం ఇస్తాను అని చెప్పిన సుభాష్ చంద్రబోస్ పోరాట పటిమ దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయం అని అన్నారు. దేశం కోసం నేతాజీ ఏవిధంగా పనిచేశారో ప్రజల కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పనిచేస్తుందని సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానం దేశానికి రక్ష అని, జననం తప్ప మరణం లేని ఏకైక వీరుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయి తేజ, రాజేష్, సాత్విక్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు

### సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### దివ్యాంగులకు ఉపకరణాలు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### రైతులు, దివ్యాంగులకు పరికరాల పంపిణీ

వేములవాడ; జనవరి 23 (వాయిస్ టుడే) : రాష్ట్రం లోని అన్ని వర్గాల సంక్షేమ మే లక్ష్యం గా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ శాఖ, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యం లో వ్యవ సాయ ఆధునీకరణ యంత్రాలు దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ మార్కెట్ యార్డ్ లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి కేంద్రాలలో యూనిఫామ్ పంపిణీ

వాయిస్ టుడే; సిరిసిల్ల; జనవరి 23: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, నూతన పథకం ద్వారా అంగనవాడి కేంద్రాలలో పిల్లల కు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సిరిసిల్ల పట్టణం లోని సంజీవయ్య నగర్ 26 వార్డు అంగన్వాడి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 26వ వార్డు ఇంచార్జ్ రెడ్డిమల్ల భాను చేతుల మీదుగా అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పెరుమండ్ల సంతోష్, వార్డు మహిళా అధ్యక్షురాలు గాజుల జయలక్ష్మి, పట్టణ సేవాదళ్ ఉపాధ్యక్షులు నందు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్, సంజీవయ్య నగర్ యువజన సంఘం యువ నాయకులు పెరుమాండ్ల శ్రీకాంత్, కిషోర్,అంగనవాడి టీచర్ సిరిగిరి వనజ, అంగన్వాడి ఆయా సంటి పద్మ, స్థానిక సంజీవయ్య నగర్ నాయకులు, స్థానికులు,మహిళలు, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కోసం వాక్‌థాన్ రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2 కె రన్



వేములవాడ; జనవరి 23 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలు యువత,విద్యార్థులు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయగలరని,జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ అధికారుల తో కలసి వాక్?థాన్--రన్ ఫర్ రోడ్ సేఫ్టీ పోస్టర్స్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ. రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమల పై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉదయం 07:00 ఖఎ గంటలకు చెక్కపల్లి చౌరస్తా నుండి బలనగర్ కోర్టు గ్రౌండ్ వరకు నిర్వహిస్తున్న 2 కె రన్ లో ప్రజలు యువత, విద్యార్థులు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్య లో పాల్గొని రోడ్డు భద్రతా,ట్రాఫిక్ నియమాలను తప్పని సరిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించడంలో భాగస్వాములు కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో వేముల వాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ వేంకటేశ్వర్లు, ఆర్.ఐ లు రమేష్, సురేష్, ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు పాల్గొన్నారు.



## 17వ బెటాలియన్‌లో ట్రాఫిక్ అవేర్ నెస్, రోడ్డు సేఫ్టీ కార్యక్రమం

సర్దాపూర్. వాయిస్ టుడే; జనవరి 23 : రాజన్న సిరిసిల్ల జిల్లా లోని 17వ బెటాలియన్ లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో ట్రాఫిక్ అవేర్నెస్, రోడ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ సూచన ల మేరకు బెటాలియన్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బెటాలియన్ సిబ్బంది, అధికారులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు సురక్షిత విధానాలు అవగహన పెంచడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రజిని, వారి బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలు పాటించడం హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం పై ఆవగహన మద్యం తాగి వాహనాలు నడపడము వంటి ప్రమాదాల గురించి వివరించారు. ఈ విషయాలు సిబ్బందికి, ప్రజలలో రోడ్డు భద్రతకు ఎంత ముఖ్య మో స్పష్టంగా తెలియజేశారు. ట్రాన్స్ పోర్ట్ శాఖ బృందం బెటాలియన్ సిబ్బంది తో సంభాషణలు, ప్రదర్శనలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమం చివరలో రోడ్డు నియమాలు పాటించి, రోడ్డు భద్రత కోసం కృషి చేయాలని సిబ్బంది, అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# టా ప్ర హుజురాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ

### - కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

హుజురాబాద్ జనవరి 23 (వాయిస్ టుడే): హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక ఏటీవో కార్యాలయము ఆవరణలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్( టా (ప్రా) హుజూరాబాద్ శాఖ అధ్యక్షుడు భారత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏటీవో తోట సోనియా, ఎస్ టి ఓ పత్యం, శివరామకృష్ణ టా ప్ర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ టా ప్ర డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరింపజేసిన హుజురాబాద్ యూనిట్ ను అభినందించినారు. తెలంగాణ రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యల కొరకు ధర్నాలు , నిరసనలు , రిలే నిరాహార దీక్ష రూపములో నిరంతర పోరాటం చేస్తూ సమస్యల



పరిష్కారంలో టా ప్ర ప్రధాన భూమిక ను పోషిస్తున్నదని తెలియజేయడానికి గర్వంగా ఉందన్నారు. మార్చి 2024 నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో తాత్సారం చేస్తూ పెన్షనర్లను మనోవేదనకు గురి చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ చర్యను గర్హిస్తూ పెన్షనర్లు అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెన్షనర్ల అందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించేంతవరకు టా ప్ర రాష్ట్ర శాఖ ఆదేశానుసారము తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. కార్యక్రమంలో టా ప్ర హుజురాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, ఉపాధ్యక్షులు తాటిపాముల కనుకయ్య, గౌరీశెట్టి సాంబయ్య, బొంగోని వెంకటయ్య, బీసీ జేఏసీ నాయకులు సందేల వెంకన్న, ఇప్పకాయల సాగర్, పల్లె సతీష్ గౌడ్, మహమ్మద్ ఖలీల్ హుస్సేన్, సురేష్, టా ప్ర సభ్యులు దొంత హరికిషన్, చొల్లేటి మల్లారెడ్డి, పెద్దపేట రమేష్ గూడూరి స్వామి రెడ్డి గాజర్ల బుచ్చి రాజం తౌటాం సంపత్ కుమార్ పి సత్యనారాయణ చాడ సమ్మిరెడ్డి కే రాజిరెడ్డి మంతెన సుదర్శన్ కందుల ఆది రెడ్డి లింగయ్య గరవేన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చూపంతా కరీంనగర్ కార్పొరేషన్ వైపే

## మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యం

## బీజేపీలోకి వచ్చేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు రెడీగా ఉన్నారు

### కలిసికట్టుగా పనిచేద్దాం కాషాయ జెండా ఎగరేద్దాం

### పార్టీ నేతల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్,జనవరి 23(వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా? లేదా? అనే దానిపై రాష్ట్రమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.ఈసారి బీజేపీకి మంచి వాతావరణం ఉందని,కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.వారిని సాదరంగా ఆహ్వానించడంతోపాటు కలిసికట్టుగా పనిచేసి కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేద్దామని కార్యకర్తలకు పిలుపనిచ్చారు. గెలిచే అవకాశమున్న చోట పార్టీ కార్యకర్తలకే టిక్కెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు.కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్‌లో బీజేపీ నేతల సమావేశం జరిగింది. 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు.అట్లాగే 56వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి తన అనుచరులతో కలిసి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి,మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ,మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లరమేశ్,సీనియర్ నేతలు ఓదేలు,వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్,డాక్టర్ పుల్లెల పవన్, బోయినిపల్లి ప్రవీణ్,గుజ్జ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సదర్భంగా సమావేశానికి హాజరైన నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ "బీజేపీలో పార్టీ నిర్ణయమే ఫైనల్.పార్టీ కంటే పెద్దోళ్లు ఎవరూ లేరు. ఎవరున్నా లేకున్నా పార్టీ కొనసాగుతుంది. గతంలో ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండే.ఇప్పుడు వరుసగా 3సార్లు అధికారంలో కొనసాగుతోంది."అని చెప్పారు.దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ వారసత్వ కుటుంబ రాజకీయాలతో దేశాన్ని కుంటుపడేసిందన్నారు. అట్లాంటి కాంగ్రెస్ పార్టీని ఈ దేశంలో లేకుండా చేయడమే లక్ష్యంగా మోదీ నాయకత్వంలో కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదంతో కసితో పనిచేస్తున్నామని చెప్పారు."కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కసితో పనిచేస్తున్న జిల్లాల్లో కరీంనగర్ అగ్రస్థానంలో ఉంది. ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్‌లో కరీంనగర్ జిల్లా కార్యకర్తల భాగస్వామ్యం చాలా ఎక్కువ.కరీంనగర్ కార్యకర్తల సహకారంవల్లే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సక్సెస్ అయిన. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా? లేదా? అనే దానిపై రాష్ట్రమంతా ఎదురు చూస్తోంది"అని పేర్కొన్నారు.'బీజేపీకి అద్భుతమైన మంచి వాతావరణం ఉంది.ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు రావడానికి సద్ధంగా ఉన్నారు.వాళ్లను రానీయకుండా కొందరుఅడ్డుకోవాలనుకుంటున్నారు.ఇది సరికాదు.కరీంనగర్ మేయర్ సీటును బీజేపీ కైవసంచేసుకోవాలంటే అందరం కలిసి పనిచేయాలి"అని కోరారు.కరీంనగర్ మేయర్ సీటును కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని,అందుకోసం దేనికైనా తెగించడానికి సిద్ధపడదామని చెప్పారు.ఎన్నడూ లేనివిధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తాకిడి ఎక్కువగా ఉందని,ఒక్కో డివిజన్ కు 20 మందికిపైగా టిక్కెట్ ఆశిస్తున్నారని చెప్పారు.గెలిచే అవకాశమున్న చోట పాత కార్యకర్తలకే తప్పనిసరిగా టిక్కెట్లు ఇస్తామని,కష్టపడినా గెలిచే అవకాశం లేనిచోట ప్రత్యామ్నాయం చూస్తామని తెలిపారు.వివిధ సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని,టిక్కెట్లు రానివారిని సముదాయించాల్సిన బాధ్యత జోన్ అధ్యక్షులు,పార్టీ నేతలపైనే ఉందని చెప్పారు."వివిధ పార్టీలకు చెందిన నేతలు బీజేపీలోకి వచ్చినా వాళ్లకే టిక్కెట్లు గ్యారంటీగా ఇస్తామనే అవకాశమే లేదు.అంతిమంగా సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు కేటాయింపు ఉంటుంది"అని స్పష్టం చేశారు.



## నేతాజీ డిగ్రీ కళాశాలలో ఘనంగా నేతాజీ యూత్ ఫెస్టివల్

### నేతాజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన

సిరిసిల్ల; జనవరి 23: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ని పురస్కరించు కొని నేతాజీ యూత్ ఫెస్టివల్ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం, ఆయన దేశభక్తి, త్యాగాలను వివరిస్తూ ఉపన్యాసాలు ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్విదర్ రావు మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్?ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత ఆశయాల ను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.కళాశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తాము చేరుకోవాలనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా కష్టపడి చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జూపల్లి పృథ్వీదర్ రావు, కరస్పాండెంట్ నాయిని జగన్ మోహన్ రావు ప్రిన్సిపాల్ రేశం శ్రీకాంత్, డైరెక్టర్ జూపల్లి పద్మాదేవి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా వసంత పంచమి వేడుక అంగరంగ వైభవంగా చిన్నారులకు అక్షరాభ్యాసం



జమ్మికుంట జనవరి 23 (వాయిస్ టుడే): తేదీ 23 1 2026 శుక్రవారం రోజున శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంటలో వసంత పంచమి ( శ్రీ పంచమి) సందర్భంగా వరప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సరస్వతి హోమము మరియు సామూహిక అక్షరాభ్యాసము జరిగింది. ఈ ఉత్సవంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి, డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ కనవేన తిరుపతి దంపతులు, సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారుని అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు మామిడి ఐలయ్య, బుర్ర శివయ్య, శ్రీమతి గర్రెపల్లి నిరుపారాణి, శ్రీ దొంతుల రాజకుమార్ , కేతిపల్లి మాధవ రెడ్డి, శ్రీ రావికంటి నీలకం, పాఠశాల ప్రధానాశాలు గుడికందుల సుదర్శన్ , శ్రీమన్నారాయణ, ఎక్కటి రఘోత్తం రెడ్డి పాల్గొన్నారు. అక్షరాభ్యాసంలో 80 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. సుమారుగా ఈ కార్యక్రమంలో350 మంది పాల్గొన్నారు. నేతాజీ జన్మదిన వేడుకలు కూడా జరిగినవి, చిన్నారుల వేషధారణలు ఎంతో ఆకర్షించాయి. కార్యక్రమంలో వాసవి క్లబ్ వారు విద్యార్థులకు బుక్స్ అందించారు.




## జాతీయ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : డిటీసీ పురుషోత్తం

తిమ్మాపూర్,జనవరి 23(వాయిస్ టుడే): రోడ్డు పైన వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని కరీంనగర్ జిల్లా డిటీసీ పురుషోత్తం అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నపుడు ప్రతి ఒక్కరూ జాగురకతో ఉండాలని,ట్రాఫిక్ నియమాలు పాటించినప్పుడే ఆక్సిడెంట్స్ నుండి బయటపడతామని అన్నారు.ప్రతి ఒక్కడ్రైవర్ ఫిట్నెస్ గా ఉండాలని అన్నారు.అలాగే వాహనదారులు వాహనాల ఫిట్నెస్ తప్పక తీసుకోవాలని,అలాగే వాహనాలు అధిక లోడ్ తో నడపవద్దని తెలిపారు. డిటీఓ చక్రవర్తి, ఎంవీఐ లు రవి,హరిత డిటీసీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సమ్మక్క సారక్క జాతర ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్,జనవరి 23(వాయిస్ టుడే): నగరంలోని 51వ డివిజన్లోనీ ఎస్టీ కాలనీ వాసులు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.వారి ఆధ్వర్యంలో చింతకుంటలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం వారి చేతుల మీదుగా జాతరకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డివిజన్లో వారి కమ్యూనిటీ హాల్ అసంపూర్తి నిర్మాణంతో ఉందని, దానినీ పూర్తి చేయాల్సిందిగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. నిధులు మంజూరు చేసి కమ్యూనిటీ హాల్ పూర్తి చేసి ఇస్తాననీ వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దాంతోపాటు చింతకుంటలో జరిగే ఉత్సవానికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని చెప్పగా వెంటనే విద్యుత్ శాఖ ఎస్ ఈ కి ఫోన్ చేసి సంబంధించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. దాంతోపాటు రానున్న రోజుల్లో జాతర సమయంలో మంచినీటికి ఇబ్బంది జరగకుండా బోర్ వేస్తానని హామీ ఇచ్చారు.



## నమ్మిన సిద్ధాంతం కోసం, దేశ ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్

### చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం

కరీంనగర్,జనవరి 23(వాయిస్ టుడే): స్వాతంత్ర సమరయోధులు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు,అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని నగరంలోని సుభాష్ నగర్ లో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరయోధులు,అఖిలభారత కాంగ్రెస్ కు రెండుసార్లు అధ్యక్షులుగా వ్యవహరించారని,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్రం సిద్ధిస్తుంది అని నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి ఆంగ్లేయులు అనేకసార్లు జైల్లో నిర్బంధానికి గురిచేసి ఇబ్బందులు పెట్టినా నమ్మిన సిద్ధాంతం కోసం ఈ దేశ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తి నేడు వారి ఆశయాలను వారి సిద్ధాంతాలను నేటి యువత పునికి పుచ్చుకోవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ వారి ఆశ సాధన కోసం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పక్షాన ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ,సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం,బానోతు శ్రావణ్ నాయక్,కొర్వి అరుణ్ కుమార్,గంట కళ్యాణి శ్రీనివాస్,కుర్ర పోచయ్య, అమీర్,చర్ల పద్మ,మహమ్మద్ అజీమ్, మూల రవీందర్ రెడ్డి,దండి రవీందర్, వంగల విద్యాసాగర్,ముస్తాన్,తంగేళ్ల కిరణ్,ఈశ్వరి,వసీం,శిల్ప,మాదాసు శ్రీనివాస్, సత్తినేని శ్రీకాంత్,తోట అంజయ్య, సిరికొండ శివప్రసాద్,యనమల మంజుల,షబానా మహమ్మద్ హనీఫ్,బత్తుల రాజు కుమార్, ఇమ్రాన్,రోళ్ళ సతీష్,ముల్కల కవితయోన,ఫజల్,గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నేతాజీ కలలు కన్న దేశాన్ని నిర్మించుకోవాలి

### మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డవేణి మధు



ఆసిఫ్ నగర్,జనవరి 23(వాయిస్ టుడే):నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వతంత్రం కోసం యువతను, దేశభక్తులను తన ప్రసంగాలతో ఒక్కతాటిపైకి తీసుకొచ్చి స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, జయంతి తప్ప వర్ధంతి లేని గొప్ప దేశభక్తుడు నేతాజీ అని మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డవేణి మధు కొనియాడారు.కొత్తపెల్లి మండలం ఆసిఫ్ నగర్ గ్రామంలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ జయంతి వేడుకలో గ్రామ సర్పంచ్ పెంచాల ఆంజనేయులు,యువజన సంఘం అధ్యక్షుడు ఉప్పు అశోక్ తో కలిసి నేతాజీ బోస్ కు నివాళాలు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూస కరుణాకర్,మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్,మాజీ ఎంపీటీసీ దావ కమలా మనోహర్,మండల వార్డు మెంబర్ ఫోరమ్ అధ్యక్షుడు దుర్గం అంజయ్య,గ్రామ పంచాయతీ పాలక సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి23 (వాయిస్ టుడే): ప్రజాస్వామ్యంలోఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,అధికారులు, కార్యాలయ ఉద్యోగులతో కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరాలు18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



## బ్రహ్మోత్సవాల మొదటి రోజు అధ్యయనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్,జనవరి 23(వాయిస్ టుడే): మార్కెట్ రోడ్డు శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు అధ్యయనోత్సవంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి దర్శనం చేసుకొని స్వామి వారి సేవలో తరించాలని కోరారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. స్థానిక నాయకులు దన్నా సింగ్, రజిత రెడ్డి,ముక్క భాస్కర్, ముత్యం శంకర్ పాల్గొన్నారు.